## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:347 | ఆదివారం ,జూలై 20, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అపోలోలో హైకోర్టు న్యాయమూర్తికి సీఎం పరామర్శ

జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హైకోర్టు న్యాయమూర్తి సీవీ భాస్కర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా



## ఉరేసుకుని స్కూల్ టీచర్ ఆత్మహత్య

### స్నేహితుల వేధింపులే కారణమంటూ సెల్ఫీ



మేడ్చల్‌లోని లాడ్జిలో మెదక్ జిల్లాకు చెందిన గవర్నమెంట్ స్కూల్ టీచర్ ఉరేసుకుని చనిపోయన ఘటన కలకలం రేపింది. మెదక్ పట్టణానికి చెందిన గవర్నమెంట్ టీచర్ కాముని రమేష్ శనివారం మేడ్చల్ లోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ప్రాణం తీసుకున్నాడు. 2లో▸



## దౌత్య విభేదాల తర్వాత..
## తొలిసారి మాల్దీవులకు ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారంలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జులై 23 నుంచి 26 వరకు యూకే , మాల్దీవుల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. 2లో▸

- గత జనవరిలో ప్రధాని మోదీ లక్షద్వీప్‌ను సందర్శించి, సాహసాలు చేయాలనుకున్నవారు అక్కడికి రావాలని పిలుపునిచ్చారు.
- దీనిపై మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీశాయి.
- దీని పర్యవసానంగా, అనేక మంది భారతీయులు మాల్దీవుల పర్యాటక ప్రణాళికలను రద్దు చేసుకున్నారు. సోషల్ మీడియాలో BoycottMaldives హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది.
- మాల్దీవులు వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టి, ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని తెలిపి, సదరు మంత్రులపై వేటు వేసింది.

## 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి



2లో

- »750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్
- »శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- »వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- »పనులను పరిశీలించిన అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి

## హైదరాబాద్‌లో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొన్నం




2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు



2లో

# ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు..
# నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి



- రాష్ట్రాభివృద్ధికి ప్రతి నెలా ఒక కార్యక్రమం చేపడతామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.
- రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.
- ఆంధ్రప్రదేశ్‌ను "స్వచ్ఛాంధ్రప్రదేశ్"గా మార్చడం ద్వారా "స్వర్ణాంధ్రప్రదేశ్"గా మారుతుందని అన్నారు.
- జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణమని పేర్కొన్నారు.
- తిరుపతిలో చదువుకున్నానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు.

తిరుపతి: రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.
"అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తాం. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తాం. 2లో

## ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించిన చంద్రబాబు



మిగతాది 2లో

# సంపాదకీయం

## ఈ సర్‌తో ఏ ప్రజాస్వామ్య వెల్గులకు

ఆర్థిక సంస్కరణల ప్రథమ దశ అంటే 1991%-%96 సంవత్సరాల మధ్య మన రాజ్యాంగ వ్యవస్థలలో అత్యుత్తమ, అత్యంత ప్రభావశీల సంస్థ ఏది? అనే విషయమై దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించి ఉంటే ప్రజలు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) వైపే మొగ్గు చూపి ఉండేవారు. రాజ్యాంగ న్యాయస్థానాల కంటే ఈసీఐకే అత్యధికులు ప్రథమ గణ్యత నిచ్చేవారనడంలో సందేహం లేదు. ఈసీఐకు అటువంటి గౌరవం దక్కడానికి ప్రధాన కారకుడు ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) టి.ఎన్. శేషన్. ఆయన హయాంలో ఈసీఐ స్వతంత్రత, న్యాయవర్తన, నిష్పాక్షికతతో తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించిందని ప్రతి ఒక్కరూ గుర్తించారు, గౌరవించారు. శేషన్ అనంతరం సీఈసీలుగా బాధ్యతలు నిర్వర్తించిన ఎమ్ఎస్ గిల్, జేఎమ్ లింగ్డో, టిఎస్ కృష్ణమూర్తి, నవీన్ చావ్లా, ఎస్‌వై ఖురేషీలు ఈసీఐ స్వతంత్రత, న్యాయవర్తన, నిష్పాక్షికతను దృఢంగా కాపాడారు. ఇతర సీఈసీలు నిర్వాచన్ సదన్ (భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం)కు ఎలా వచ్చారో అలా వెళ్లిపోయారు. అధికారంలో ఉన్న ప్రభుత్వానికి కొన్నిసార్లు లొంగిపోయేవారు, మరికొన్నిసార్లు లొంగిపోలేదన్న విధంగా కనిపించేవారు. గత పన్నెండు సంవత్సరాలుగా సీఈసీలుగా నియమితులైన వారి విధి నిర్వహణ తీరుతెన్నులను రాజ్యాంగ దర్పణంలో చూస్తే వారు భారత ప్రజాస్వామ్యానికి ఉపద్రవాలే అని నిర్మొహమాటంగా చెప్పక తప్పదు.

ఈసీఐ స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న సంస్థ. స్వతంత్ర భారత తొలి సంవత్సరాలలో ఎన్నికల నిర్వహణను ఒక గొప్ప సవాల్‌గా పరిగణించలేదు. స్థానిక పెత్తందారులు ఓటు ఎవరికి వేయాలో నిర్దేశిస్తే అత్యధికులు వారికే ఓటు వేసేవారు. కొన్ని సామాజికవర్గాల వారిని ఓటు వేయకుండా అడ్డుకునేవారు. ఓటుహక్కును వినియోగించుకోలేనివారు పేదలు, ఎటువంటి పలుకుబడి లేనివారు. ఫిర్యాదు ఎలా చేయాలో కూడా తెలియనివారు. ఈ కారణంగా కాంగ్రెస్‌కు ఎలాంటి రాజకీయ సవాళ్లు ఎదురయ్యేవి కావు. 1967 తరువాత ఎన్నికలు కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలకు సవాల్‌గా పరిణమించాయి. 1965%-%2014 సంవత్సరాల మధ్య అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఈసీఐ విధుల నిర్వహణలో జోక్యం చేసుకునేవి కావు. ప్రభుత్వం తమ బాధ్యతల నిర్వహణలో జోక్యం చేసుకుంటోందని ఏ ఈసీఐ అయినా ఆరోపించినట్టు నాకు జ్ఞాపకం లేదు. కొన్ని రాష్ట్రాల ఎన్నికలలో అధికార పార్టీకి అనుకూలంగా రిగ్గింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి.

## దౌత్య విభేదాల తర్వాత..

## తొలిసారి మాల్దీవులకు ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

: ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారంలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జులై 23 నుంచి 26 వరకు యూకే , మాల్దీవుల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మాల్దీవులతో బలమైన దౌత్య సంబంధాలు, పరస్పర ప్రయోజనాలు పునరుద్ధరించడానికి ఈ పర్యటన సహకరిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తంచేశారు.

జులై 23-24 తేదీలలో మొదట యూకేలో జరగనున్న భారత్-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై జరిగే చర్చల్లో మోదీ పాల్గొని..ఒప్పందంపై సంతకం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. యూకే ప్రభుత్వంతో దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు. అనంతరం జులై 25-26 తేదీలలో ప్రధాని మాల్దీవులకు వెళ్లనున్నారు. మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారు.

గతేడాది జనవరిలో లక్షద్వీప్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ.. సాహసాలు చేయాలనుకున్నవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఇది ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీసే స్థాయికి చేరింది. అనేకమంది భారతీయులు.. ఆ దేశ టూర్ ప్లాన్‌ను విరమించుకున్నారు. సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. ఆ వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిన మాల్దీవులు.. ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. అనంతరం ఆ మంత్రులపైనా వేటు వేసింది. ఆ తర్వాత నుంచి అధ్యక్షుడు ముయిజ్జు తీసుకున్న భారత వ్యతిరేక నిర్ణయాలు కూడా ఇరుదేశాల మధ్య దూరాన్ని పెంచాయి.

## హైదరాబాద్‌లో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

మొదటిపేజీ తరువాయి

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు- తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు- సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

## కులగణన డేటా మాత్రమే కాదు..

## తెలంగాణ హెల్త్ చెకప్: సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది.

వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, అధికారులు పాల్గొన్నారు.

## ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు..

## నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి

మొదటిపేజీ తరువాయి

నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయలేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా..?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

## ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించిన చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

తిరుపతి: ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో పర్యటించారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా.. రేణిగుంట మండలం తూకివాకం వద్ద ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను చంద్రబాబు పరిశీలించారు. ట్రీట్ చేసిన నీటిని ఎలా సద్వినియోగం చేస్తున్నారని అధికారులను అడిగారు. రీసైకిలింగ్ కోసం వచ్చిన ఘన వ్యర్థాలను వినియోగించుకున్న తర్వాత వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని సూచించారు. తిరుపతి సహా 40 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో సేకరించిన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని స్పష్టం చేశారు. విశాఖ సహా పరిసర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో వ్యర్థాలను సద్వినియోగం చేసేలా చూడాలని పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో దేశానికి రోల్ మోడల్‌గా ఏపీ నిలిచేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

## పదేళ్లు తానే సీఎం అని రేవంత్ చెప్పడం సరికాదు: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. "పదేళ్లు తానే సీఎం అని రేవంత్ చెప్పడం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాలతోనే ఎన్నిక ఉంటుంది. ప్రజాస్వామ్యబద్ధంగా సీఎం ఎన్నిక జరుగుతుంది. తెలంగాణలోని పార్టీని వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలు సహించం. నిఖార్సయిన నేతలు, కార్యకర్తలు ఎవరూ ఇలాంటివి సహించరు" అని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి

కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం

## ఉరేసుకుని స్కూల్ టీచర్

# ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

చనిపోయే ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తన చావుకు ఫ్రెండ్స్ వేధింపులు కారణమని రమేష్ చెప్పాడు. ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండలం సర్ధన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రమేష్ గతంలో తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. అప్పులు, వడ్డీలు భారమై చెల్లించలేక రమేష్ ఏడాది కిందట చేతులెత్తేశాడు. అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మెదక్‌లో ఉన్న సొంత బిల్డింగ్, ప్లాట్లు- అమ్మి అప్పులు చెల్లించాడు. తీసుకున్న అప్పులు చెల్లించినప్పటికీ కొందరు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని, కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారని, భార్య,

పిల్లలను రోడ్డుకు ఈడ్చారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన మరణానికి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని సెల్ఫీ వీడియోలో ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఒక చిన్నారి జీవానికి కొత్త ఆశ...

### మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎం జియావుద్దీన్ కుమారుడు సైఫ్, మరియు మిత్రుడు భూమిరెడ్డి పెద్దిరెడ్డి

**జనసముద్రం న్యూస్ రిపోర్ట్, జూలై 20:**
ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మానవతా విలువలకు ప్రతీక. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ చిన్నారి వైద్యం కోసం అవసరమైన రూ. 30,000 ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎం. జియావుద్దీన్ కుమారుడు సైఫ్ మరియు ఆయన మిత్రుడు ప్రసన్నాయపల్లి గ్రామానికి చెందిన భూమిరెడ్డి పెద్దిరెడ్డి కలిసి అందించారు. శస్త్రచికిత్సకు ఈ ఆర్థిక సహాయం అందుకున్న బాలుడు, అనంతపురం జిల్లా రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి గ్రామానికి చెందిన కురుబ జయశ్రీ కుమారుడు, గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ, పేగు శస్త్రచికిత్స అవసరమైంది. ఆ కుటుంబం ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో వైద్యానికి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే సైఫ్ మరియు



భూమిరెడ్డి పెద్దిరెడ్డి స్పందించి, తమ వ్యక్తిగత సహాయంగా రూ. 30,000 అందించి నిస్వార్థ మానవత్వాన్ని చాటుకున్నారు.

**ఈ సందర్భంగా భూమిరెడ్డి పెద్దిరెడ్డి మాట్లాడుతూ -**
"ఈ చిన్నారి పరిస్థితి మనసును కలిచేసింది. అలాంటి సమయంలో సైఫ్ తో కలిసి మేము ముందుకు వచ్చాం. ఇంకా ఎవరైనా ఇలాంటి అవసరాల్లో ఉన్నా మమ్మల్ని సంప్రదించండి. మేము యథాసాధ్యం సహాయానికి సిద్ధంగా



ఉన్నాం." అని పేర్కొన్నారు.

**సైఫ్ మాట్లాడుతూ -**
"ఇది మనిషిగా మన బాధ్యత. సహాయం చేయడాన్ని మన మంచితనానికి కాదు, మన మానవత్వానికి ప్రతీకగా చూస్తున్నాం. అవసరమైన వారు ధైర్యంగా ముందుకు రావాలి. మేము ఉన్నాం." అని చెప్పారు.

అలాగే, ప్రస్తుతం బాలుడి చికిత్స కొనసాగుతోంది. ఇంకెవరైనా దాతలు బాలుడి ప్రాణాలను రక్షించడానికి సహాయంగా ఉండాలనుకుంటే, కింది వివరాల ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించవచ్చు:

Help Kid Fighting for Life
UPI Number: 6301176665
Name: Jaya Sree Kuruba (Mother)
To donate online:
http://m-lp.co/vamsikri-9?utm_mediumRwhatsapp_status_message&utm_sourceRapp

ఇంకా ఎవరైనా దాతలు సహాయం చేయాలనుకుంటే, పై నెంబర్‌ను సంప్రదించవచ్చు. పేషెంట్ కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, "ఈ మానవతా సహాయం లేకపోతే మా కుమారుడి ప్రాణం ప్రమాదంలో పడేది. మా కుటుంబం ఇది జీవితాంతం మరచిపోదు," అని తెలిపారు.స్థానికులు, సామాజిక వేత్తలు వీరి మంచితనాన్ని అభినందిస్తూ, "ఇలాంటి యువతే సమాజానికి మార్గదర్శకులు" అని ప్రశంసించారు.

# హుజురాబాద్ లో ఘనంగా జరిగిన ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్ :

**జనసముద్రం న్యూస్ జూలై 20 హుజురాబాద్**

హుజురాబాద్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో శనివారం రోజున అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ వై స్కిల్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్ లో భాగంగా ఒక రోజు ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ ను జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారులు సెక్టోరియల్ ఆఫీసర్ ఎం . శ్రీనివాస్ , అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ కే. మహేందర్ , హుజురాబాద్ మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.తిరుమల మరియు



అమెరికన్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ లంక. మహేందర్, ప్రారంభించి విద్యార్థులు రూపొందించిన వివిధ స్టాల్స్ ని సందర్శించారు. ఈ వర్క్ షాప్ లో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల నుండి 10 ఉన్నత పాఠశాలల విద్యార్థులు స్వయంగ పాల్గొని వివిధ రకాల వ్యాపార లావాదేవీలను నిర్వహించి బ్యాంకింగ్ వ్యవస్థ , వ్యాపార రంగం, ఆర్థిక లావాదేవీలు, ఇన్సూరెన్స్, ఎటిఎం సర్వీసుల సేవలు, నగదు రహిత లావాదేవీలు తదితర అంశాలపైనా సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు రాజుగురు హిరేమత్, దూరంగ్ బోసు మల్లిక్, లంక. మహేందర్, క్లస్టర్ కోఆర్డినేటర్లు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.

# ఎమ్మెల్యే సార్ జరా ఇటువైపు చూడు

**వెల్దండ,జులై,19(జనసముద్రం న్యూస్)**



వెల్దండ మండలం పరిధిలోని ఉమ్మడి చేర్యాకర్ గ్రామపంచాయతీ నుండి గానుగట్ తండా వెళ్లే రోడ్డు సమీపంలో వాగుపై ఉన్న పురాతనమైన బ్రిడ్జి ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళలో ఒకవైపు వస్తున్న వాహనదారులకు వాగులో పడిపోయే పరిస్థితి ఉన్నందున. ఇక్కడ ప్రజలు బ్రిడ్జికి ఇరువైపులా గోడ నిర్మించి ప్రమాదం నుండి కాపాడాలని ప్రజల కోరుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం చేసేవారు ఇటువైపు రావాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నట్లు ఇక్కడ ప్రజలు తెలిపారు. సారు జరా ఇటువైపు చూడు అంటూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇక్కడ ప్రజలు కోరారు. వెంటనే బ్రిడ్జిపై ఇరువైపులా గోడ నిర్మించి ప్రమాదాల నుండి రక్షించాలని వేడుకుంటున్నారు.

# న్యూ కాకతీయ మోడల్ స్కూల్ లో బోనాల జాతర

**జనసముద్రం న్యూస్ జులై 20 హుజురాబాద్**



పట్టణంలోని న్యూ కాకతీయ మోడల్ స్కూల్ లో శనివారం రోజున బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బోద్దుల రాజ్ కుమార్, డైరెక్టర్లు తవుటం గోపాల్, మాసాడి వెంగళరావు లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో రంగ వల్లులు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బోనం కుండలను పసుపు కుంకుమ, వేపాకులతో అలంకరించుకొని బోనాలు ఎత్తుకొని బోనాల పాటలు, నృత్యాలతో పాఠశాల ఆవరణం చూపరులకు కనువిందు చేశాయి. కరస్పాండెంట్ మాట్లాడుతూ... విద్యార్థులలో ఆధ్యాత్మికత పెంపొందించుటకు బోనాల పండుగ ఎంతగానో ఉపయోగపడుతుందని అని అన్నారు.మన సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, రమేష్, శ్రీనివాస్, రమేష్ సమ్మయ్య, ఉపేంధీర, మానస, ఆశ ,మౌనిక అశ్విని, రమా ,సంధ్య సరిత, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

**జన సముద్రం న్యూస్ జూలై 20 నల్గొండ జిల్లా.దేవరకొండ**

క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది యువత అన్ని రంగాల్లో రాణించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు . రమావత్. రవీంద్ర కుమార్ తనయుడు.టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రామావత్ హిమావంత్ కుమార్. అన్నారు కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్



హిమావంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. జిల్లాస్థాయిలో క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు.యువతకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్, రమావత్ రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ వాజిద్ పాషా,మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, గ్రామ అధ్యక్షులు పంగ లాలయ్య,జంగీర్, రాపర్తి శ్రీను, యాదగిరి , పంగ రామయ్య,బొడ్డుపల్లి యాదయ్య, పంది హరికృష్ణ, కావటి వెంకటేష్, కొర్ర బీమా,అఫ్రోజ్,నిర్వాహకులు పంగ మల్లేష్, చింటూ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంకి వినతి పత్రం అందజేసిన తాజ్పూర్ గ్రామస్తులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.20) జనసముద్రం న్యూస్**



భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామస్తులు శ్రీ శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ని గ్రామంలో ఎవరి ప్రమేయం లేకుండా దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీని వేశారని అట్టి కమిటీని రద్దుచేయాలని తాజ్పూర్ గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎవరికి తెలవకుండా ఎవరి ప్రమేయం లేకుండా శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయం కమిటీని వెయ్యడం చాలా దారుణమని అన్నారు.అట్టి కమిటీని తక్షణమే రద్దుచేసి గ్రామంలోని అందరి అభిప్రాయం తీసుకొని నూతన కమిటీని వేయాలని కోరారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, గిరిబాబు, మైసయ్య, వెంకటేష్ ,గోవర్ధన్, కిరణ్, సందీప్, రామకృష్ణ, మధు, కృష్ణ, రాములు, నరసింహ, రాజు, కొండల్, భాస్కర్, మహేష్, నరసింహ, రమేష్, బాలయ్య, పోచయ్య, శంకరయ్య,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ పాఠశాలలో బోనాల పండుగ

- **తెలంగాణ ప్రాణం బోనాల పండుగ**
- **పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు**

**జనసముద్రం న్యూస్ జులై 20 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ ట్యూడ్ స్కూల్లో ఘనంగా బోనాల సెలబ్రేషన్స్ లో శనివారం రోజున బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో రంగ వల్లులు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బోనం కుండలను పసుపు కుంకుమ, వేపాకులతో అలంకరించుకొని బోనాలు ఎత్తుకొని బోనాల పాటలు, నృత్యాలతో పాఠశాల ఆవరణం చూపరులకు కనువిందు






చేశాయి. కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ... విద్యార్థులలో ఆధ్యాత్మిక భావం పెంపొందించుటకు బోనాల పండుగ ఎంతగానో ఉపయోగపడుతుందని అని అన్నారు.మన సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థి విద్యార్థులకు తెలియజేయడం వల్ల విద్యార్థులు ముందు తరాలలో ఈ సాంప్రదాయాలను కొనసాగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పుష్కరీ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, శ్వేత, లావణ్య, కవిత, మమత, కావ్య, కృష్ణ, రాజేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పోస్ట్యొయిడింగ్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.






**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**

మల్లాపూర్ మండల్ హుస్సేన్ నగర్ గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు పోల్స్ సీడింగ్ పత్రాలు అందజేస్తారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హుస్సేన్ నగర్ చెందిన చోటి కరీంబి. సయ్యద్ చోటి బి. సయ్యద్ ఫాతిమా బి. సయ్యద్ కరీం బి. తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పోస్టింగ్ పత్రాలను మా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బీద ప్రజలకు సాయం చేస్తారు అని తెలిపారు

# టీచర్ కి సహకరించిన ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలి

- **జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 20**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీసులో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ రవీందర్ ను కలిసి బయ్యారం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేయాలని ఆర్ సి ఓ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి



ఐదు ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో దాదాపుగా 2500 మంది విద్యార్థినీ విద్యార్థులను తమ తల్లిదండ్రులు చదువు చెప్పే గురువులపై ఎంతో నమ్మకంతో గురుకుల పాఠశాలలో పంపించడం జరుగుతుంది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా డైట్ చార్జీ మంచి పౌష్టికాహారం అందిస్తుంది మరియు ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇస్తున్నారు. ఇలాంటి సందర్భంలో విద్యాబుద్ధులు నేర్పవలసిన గురువులు కీచకులుగా మారి అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఇట్టి విషయం గత రెండు నెలలు కావస్తున్నా కూడా పాఠశాల ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ లు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ కీచక టీచర్కు మద్దతుగా నిలిచారు. దీంతో ఆగ్రహించిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ పోలీసు డిపార్ట్మెంట్ వారికి దరఖాస్తు చేసుకోగా విచారణ జరిపి జైలుకు పంపించడం జరిగింది. ఇటువంటి కీచక టీచర్కు సహకరించి, అతనిపై ఎటువంటి చర్యలు తీసుకొని ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలు నాయక్, మరిపెడ మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మండలంలోని పలు గ్రామాల్లో హెచ్ఎండి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన కుంభం..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి మండలంలోని అనంతారం, తాజ్ పూర్,హన్మపురం, మన్నెవారిపంపు, వడపర్తి, బస్వపురం, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి గ్రామాలలో పర్యటించి హెచ్ఎండీఏ నిధుల ధ్వారా మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని పథకాలు అమలవుతున్నాయని గత ప్రభుత్వంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇయ్యలేదని త్వరలో ప్రతీ మండలంలో నూతన రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు.. గతంలో ఎన్నడు లేని విదంగా హెచ్ఎండీఏ నిధులు తీసుకొచ్చి భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.. కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తుందని అనడం పట్ల వారికి బుద్ధి లేదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికలలో ప్రజలు డిపాజిట్లు గల్లంతుచేసిన కేటీఆర్ కు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు కేసీఆర్ ప్రభుత్వం భార్యాభర్తలు మాట్లాడుకున్న ఫోన్ కూడా ట్యాప్ చేశారని విమర్శించారు. సినిమా హీరోయిన్లు, రాజకీయ నాయకులు, రాజకీయ ప్రత్యర్థులవి, హైకోర్టు జడ్జిలవి కూడా ఫోన్ ట్యాపింగ్ చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సమస్య మీద స్పందిస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలిమీనేటి కృష్ణారెడ్డి బ్లాక్ అధ్యక్షుడు చెక్కుల వెంకటేశం పకీర్ కొండల్ రెడ్డి, ఓరిగంటి ఆంజనేయులు, వెంకటేశం, రాంపల్లి కృష్ణ నానం కృష్ణ, నాగయ్య చుక్క స్వామి, కార్తీక్ షానూర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపి మహేష్ బాబు మృతి బాధాకరం

**జనసముద్రం న్యూస్ జూలై 20 కరీంనగర్**

హుజురాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాధవి భర్త జీదుల మహేష్ బాబు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై శుక్రవారం రోజున పరమపదించినారు. శనివారం కరీంనగర్ పట్టణంలో వారి స్వగృహము నుండి నిర్వహించిన అంత్యక్రియల ర్యాలీలో తెలంగాణ బీసీ సిటిజన్ ఫోరం నాయకులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబానికి తెలియ చేసినారు. అదేవిధంగా కీర్తిశేషులు జీదుల మహేష్ బాబు ఏసీపి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఏసీపీ మాధవి ధైర్యాన్ని కోల్పోకుండా నిబ్బరంగా ఉండేటట్లు ఆ భగవంతుడు వారికి తోడునీడగా ఉండాలని ఆకాంక్షించినారు. అంత్యక్రియల కార్యక్రమంలో తెలంగాణ బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ,ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న, కోశాధికారి ఆకుల సదానందం ,సంఘ నాయకులు ఇప్పకాయల సాగర్ ,చిలుక మారి శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు

# అన్ని వసతి గృహాలలో ప్రత్యేక అధికారులు ఫుడ్,సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసం, పై ప్రత్యేక దృష్టి పెట్టాలి,

● **జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 20

మహబూబాబాద్ జిల్లా, జిల్లాలోని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఫుడ్, సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసం, తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ ద్వారా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు, అందులో భాగంగ ఉదయం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ప్రతి వసతి గృహానికి ఒక అధికారి నియమించి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన అన్నారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెలో ప్రకారం పిల్లలకు రుచికరమైన పౌష్టిక



ఆహారం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం స్నాక్స్, తదితర అన్ని సౌకర్యాలు అందుతున్నాయో లేవో తనిఖీ చేయాలన్నారు, వసతి గృహాల పరిసర ప్రాంతాలలో ప్రతినిత్యం సానీటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య నివేదికలు పరీక్షలు నిర్వహించి సిద్ధం చేయాలని సూచించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు, వసతి గృహాలలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు, విద్య నైపుణ్యత పెంపొందించడం కోసం ప్రభుత్వం కల్పించిన డిజిటల్ క్లాసులు, ఏఐ ద్వారా విద్య బోధనలు వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అవన్నీ ప్రతి వసతి గృహాలు, విద్యాసంస్థలలో అమలు చేయాలని, ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరచడానికి తీసుకోవలసిన చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన సూచించారు, పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలని అవసరం అయిన చోట మానసిక నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని, తద్వారా పిల్లలు ఉన్నతమైన స్థాయిలో రావడం కోసం దోహదపడతాయని ఆయన సూచించారు, జిల్లా స్థాయి అధికారులు అందరూ వారికి కేటాయించిన వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు, పై ఐదు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఏలాంటి నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా పకడ్బందీగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు, ప్రత్యేక అధికారులు తనిఖీ చేసిన వివరాలు..

# గంజాయి మత్తు పదార్థాల అవగాహన సదస్సుకై

● **జన్నారం పట్టణ కేంద్రంలో ఆకాస్మిక తనిఖీ నిర్వహించిన సీఐ రమణమూర్తి, ఎస్సై జి అనూష**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 20

గంజాయి మత్తు పదార్థాలను సరాపర చేసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని లక్షేటిపేట సీఐ డి రమణమూర్తి తెలిపారు శనివారం రోజున ఉదయం 6 గంటల ప్రాంతంలో జన్నారం పోలీసు, ఆప్కారి, ఫారెస్ట్, అధికారులతో జన్నారం పట్టణ కేంద్రంలోని గాంధీనగర్ లోఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల డిసిపీ, ఏసిపి పర్యవేక్షణలో నగరంలో శాంతిభద్రతలు గంజాయి నిర్మూలన లో భాగంగా. లక్షెటిపేట గొల్లపెల్లి మౌనిక మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి సారథ్యంలో జన్నారంలోని గాంధీ నగర్ లో కార్డెన్ కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. మరియు ఐదు లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని 100 లీటర్ల గుడుంబా వాష్ నీ ధ్వంసం చేసి అట్టి వ్యక్తులపైన కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లక్షేటిపేట సిఐ రమణమూర్తి మాట్లాడుతూ సైబర్ నేరాల మరియు గాంజాయి గురించి అవగాహన కల్పిస్తూ వాటి వల్ల జరిగే అనర్థాలను వివరించినారు మరియు ఎక్కడైనా మీ పరిసరాలలో గంజాయి గురించి సమాచారం తెలిస్తే పోలీసు వారికి తెలుపగలరని వివరించినారు . ఇట్టి కార్యక్రమంలో జన్నారం పోలీస్ సిబ్బంది ఫారెస్ట్ సిబ్బంది మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



సిఐ రమణమూర్తి ,జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, దండేపల్లి ఎస్సై తాయిసొద్దీన్, ఎస్సై2 లక్షెట్టిపేట్ రామన్న మరియు ఎక్సైజ్ ఎస్సై

# సరైన సమయానికి బస్సులు నడపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కంట్రోలర్ పై చర్యలు తీసుకోవాలి

● **సిఐటియు ప్రజాసంఘాల డిమాండ్**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 20)

తాండూర్ సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ తాండూర్ బస్ డిపోలో బస్సులు సక్రమంగా నడపడం లేదని నిరసన తెలియజేయడం జరిగింది తాండూర్ ఆర్టీసీ డిపో లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని,కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలందరికీ ఉచితంగా బస్సు సౌకర్యం పెట్టినమని ప్రజలకు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాండూర్ ఆర్టీసీ బస్ డిపోలో కంట్రోలర్ రఘుపతి శంకర్, ఉద్యోగులు వారి



ఇష్టానుసారంగా బస్సులు నడుపుతూ కాలేజీ విద్యార్థులకు ప్రజలకు సరైన సమయానికి బస్సులు పంపకుండా డబ్బులు అధికంగా వచ్చే మార్గంలో బస్సులు పంపిస్తూ మిగతా వారికి బస్సులు లేకుండా విద్యార్థులకు,ప్రజలకు, మహిళలకు సమయానుకూలంగా బస్సులు రాకపోవడంతో బస్సులు వేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు మహిళలకు పెట్టి ఆర్టీసీ డిపోలలో బస్సులు లేకుండా ప్రజలకు స్కూల్, కాలేజీ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురైతున్న ఆర్టీసీ డిపో అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల మీద పని భారాన్ని పెంచుతూ వారిపై టార్గెట్లు పెట్టి డబ్బులు వచ్చే విధంగా ఆ ఏరియాలలో బస్సులు నడపాలని మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని,బస్సుల సంఖ్యను ప్రభుత్వం వెంటనే పెంచాలని తాండూరు ఆర్టీసీ బస్సు డిపోలో ఇద్దరు కంట్రోలర్స్ బదిలి అయినప్పటికీ వారిని రిలీవ్ చేయకుండా ఆర్టీసీ డిపో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో ప్రజలకు విద్యార్థులకు సరైన సమయానికి వారు బస్సులు లేకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సక్రమంగా పని చేయకుండా కాలేజీ విద్యార్థులకు,స్కూల్ విద్యార్థులకు,ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఆర్టీసీ బస్సులని ప్రజల సౌకర్యం కోసం నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు కురువ బాలప్ప,పూలే అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రఘుపతి,ప్రజలు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిసరాల పరిశుభ్ర తే ఆరోగ్య రక్ష

జన సముద్రం న్యూస్ బిజినాపల్లి మండలం 19

నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాలెం గ్రామం నందు గాయత్రి ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఈరోజు విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు హ్యాండ్ వాషింగ్ డిమానిస్ట్రేషన్ (చేతులు కడుగు విధానం గురించి) పాలెం ఆరోగ్య కార్యకర్త కూన గోవర్ధన్ ఈరోజు ప్రార్థనా సమయంలో వివరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే కాలానుగున వ్యాధులు ఇతర వ్యాధులు వ్యాపించకుండా ఆరోగ్యంగా జీవించవచ్చని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు రోజు స్నానం చేయకుంటే మురికి చెమట వల్ల చర్మ సంబంధమైన వ్యాధులే కాకుండా ఇతర జబ్బులు వ్యాపిస్తాయని తెలిపారు ప్రతిరోజుఉదయం సాయంత్రం స్నానం చేయడము అదేవిధంగా ఉతికి ఆరబెట్టిన



దుస్తులుధరించాలని సూచించారు వారానికి ఒకసారి చేతి గోళ్లను కత్తిరించుకోవాలని మరియు ఉదయం లేవగానే రాత్రి పడుకునే ముందు రెండు పూటల పేస్టుతో పళ్ళను శుభ్రం చేసుకోవాలని సూచించారు ఏఎన్ఎం గజవర్ధనమ్మ మాట్లాడుతూ చేతుల పరిశుభ్రత భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత ప్రతి ఒక్కరూ ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా చేతులు శుభ్రపరచుకొని భోజనం చేయాలని తెలియజేశారు ప్రతిరోజు ప్రతిసారి చేతులు శుభ్రంగా కడుక్కొని తినడం వల్ల టైఫాయిడ్ కలరా అతిసార జలుబు బారిన పడకుండా మనలను మనము కాపాడుకోవచ్చని సూచించారు ఆహారము కలుషితమైతే పలు రకాల జబ్బులు వస్తాయని కాబట్టి వంటగది వంట పాత్రలు తాజా కూరగాయలు రక్షిత మంచినీరు తో శుభ్రం చేసుకోవాలని సూచించారు ముఖ్యంగా వర్షాకాలంలో అప్పుడే వండిన వేడివేడి ఆహార పదార్థాలను భుజించాలని సూచించారు వ్యక్తిగత పరిశుభ్రత కాకుండా ఇంటి మరియు బడిలోని పరిసరాలను పరిశుభ్రతను విద్యార్థులు పాటించాలన్నారు కేకులు మైదా సంబంధిత పదార్థాలు కూల్ డ్రింక్స్ ప్యాకెట్లు లో లభించే ఆహారము చిరుతెండ్లు వినియోగం తగ్గించాలని సూచించారు తాజా పండ్లు ఉడికించిన గుడ్లు కూరగాయలు వేడివేడి భోజనము తగినంత మంచినీరు నిత్యం ఎనిమిది గంటలు నిద్రపోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని వివరించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీ ఉపాధ్యాయులు శివకుమార్ తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# టీజేయూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబాని మర్యాద పూర్వకంగా కలిసిన టీజేయూ నేతలు

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.20)
జనసముద్రం న్యూస్ ఆత్మకూరు:-



భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాని ఆత్మకూరు మండల టీజేయూ అధ్యక్షులు గడ్డం నాగరాజు,గుర్రం మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గడ్డం నాగరాజు మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో వివిధ దిన పత్రికలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు దృష్టికి తెసుకెళ్లాలని కోరారు. ఆత్మకూరు మండల వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీర్ల ఐలయ్యకి,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం: ముఖ్యఅతిథిగా.జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జూలై 20 నల్గొండ జిల్లా. దేవరకొండ



భారతీయ జనతా పార్టీ దేవరకొండ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి దేవరకొండ మున్సిపల్ బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి.విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి.మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో రాబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నరేంద్ర మోడీ యొక్క పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజల్లోకి తీసుకువెళ్లి నరేంద్ర మోడీ.యొక్క పథకాలను వివరించాలని కార్యకర్తలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వనం నరేందర్ రెడ్డి.బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సముద్రాల సహదేవ్, చిలక రాజు బిక్కు, చిత్రాల నాగేంద్ర, మహిళ మోర్చ జిల్లా కార్యదర్శి జల్దా గీతారాణి, ఉపాధ్యక్షులు కాసుల శంకరయ్య, కోశాధికారి నీల సుమన్, రెడ్డి శంకర్, పున్న వెంకటేష్ నేత, మాతంగి ప్రేమ్, ఎర్ర బిక్షపతి, శంకర్ నాయక్, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు

# అనంతరంలో అభివృద్ధి పథకాలు పెన్షన్లు సిసి రోడ్ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా



భువనగిరి మండలం అనంతారం గ్రామంలో గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరపున బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 18 నెల అవుతుంది కానీ ఇంతవరకు కొత్త పెన్షన్స్ ఇవ్వలేదని వృద్ధులవి వితంతులవి కల్లుగీత కార్మికుల వి ఫిజికల్ హ్యాండ్ క్యాప్డ్ క్యాండిట్లవి పెన్షన్లు మంజూరు చేయాలని అదేవిధంగా అర్హత ఉన్న పల్లెపాటి ధర్మయ్య లాంటి వారికి కొంతమందికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అడగడం జరిగింది అలాగే అనంతారం ఎక్స్ రోడ్ నుండి నాగినేని పెల్లి వరకు ఆర్ అండ్ బి రోడ్డు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డు చేయాలని మరియు అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద అండర్పాస్ బ్రిడ్జి లేక అనంతారం నుండి బొమ్మలారం వెళ్లే వాళ్లకు చాలా ఆక్సిడెంట్లు యితున్నాయని చెప్పి ఎంపీ గారి ద్వారా మాట్లాడి అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యే గారికి వినతిపత్రం ఇవ్వడం ం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొట్టు మల్లేశం తాజా మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్ మాజీ సర్పంచ్ హరిబాబు మాజీ ఉపసర్పంచ్ చిగురుపల్లి సోమయ్య బొబ్బల మీనా రెడ్డి పల్లెపాటి కొండలు మధిర వినోద్ కొంగల వెంకటేష్ పల్లెపాటి నరసింహ బొట్టు శేఖర్ ఎడ్ల నాగరాజ్ పల్లెపాటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా బోనాల పండుగ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):



చొప్పదండి పట్టణంలో స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిన్నటి రోజున బోనాల పండుగను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు బోనం ఎత్తుకొని భవిష్యత్తులో ఎటువంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా చల్లగా చూడాలని గ్రామ దేవతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరీ శెట్టి రత్నాకర్ రెడ్డి డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ డైరెక్టర్లు పంతగాని అనిల్,వెంగల హరిప్రసాద్ ఉపాధ్యాయలు స్వప్న,కృపాకర్, జగన్,రాజేశం, సతీష్ వందన,అనూష, రేఖ, మౌనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యండి

జన సముద్రం న్యూస్ బిజినాపల్లి మండలం జూలై 19



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూలు జిల్లా మూడో మహాసభ సందర్భంగా ఈరోజు లట్టుపల్లి గ్రామంలో కరపత్రం విడుదల చేస్తూ శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బిజినపల్లి మండల సహాయ కార్యదర్శులు ఈర్ల భూపేష్, ఏ మధు గౌడ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడో మహాసభను కలవకుర్తి పట్టణంలో ఆగస్టు 1.2 తేదీ లో నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఈ మహాసభకు పెద్ద ఎత్తున లట్టుపల్లి గ్రామం నుండి జన సమీకరణ చేసి మహాసభను జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంగంపేట శీను, బుగ్గ నాగన్న, ఉషన్న, చంద్రయ్య, రాములు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎంపీ అరెస్టు దుర్మార్గం : ఎంపీపీ



**జనసముద్రం వీరబల్లి, జులై 19,**
రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మండల ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే దుర్మార్గమైన పరి పాలన కొనసాగుతుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దగ్గర నుండి సంక్షేమానికి కాకుండా అరెస్టుల మీదే దృష్టి పెట్టారని, ఎవరిని అరెస్టు చేస్తే వైసిపి పార్టీ దెబ్బతింటుందో వారిని దశలవారీగా అరెస్టు లు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీల మీద దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే కేవలం కక్ష సాధింపు చర్యలు చేపట్టి రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని ప్రజలకు మాత్రం కంటి తుడుపు చర్యలు మాత్రమే చేస్తూ మభ్యపెడుతోందని ఆరోపించారు. అరచేతిని అడ్డపెట్టి సూర్యుని ఆపడం ఎంత కష్టమో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఆపడం అంతే కష్టమన్నారు. ఎవరేం చేసినా ఎన్ని అరెస్టులు చేసినా, రెడ్బుకు రాజ్యాంగాన్ని రచించినా కచ్చితంగా తిరిగి జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు గ్రామాల దగ్గర నుండి నియోజకవర్గాల వరకు ప్రజలను నాయకులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఎక్కడ వైసిపి పార్టీకి ఆదరణ ఉందో అక్కడ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ దుర్మార్గమైన రకంగా పాలించడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పాలించాలని లేకపోతే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే గట్టిగా బుద్ధి చెబుతారని హితోపలికారు అరెస్టుల పరంపర ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# నర్సరావుపేట లో ఘనంగా జరిగిన "ఛలో విజయవాడ" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, జూలై 20**
పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో, జూలై 21న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త "ఛలో విజయవాడ" ఉద్యమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నరసరావుపేట డివిజన్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించబడింది. గోడ పత్రాలను ఆవిష్కరించిన ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా విద్యుత్ ఉద్యోగ సంఘం నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పోస్టర్ ఆవిష్కరణను ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ కసా రాంబాబు, ఏఐటీయూసీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షులు %ూ%. ప్రసన్న కుమార్, జిల్లా కార్యదర్శి పీ.వి రాయుడు సంయుక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ "విద్యుత్ రంగంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, కార్మికుల పక్షాన నిలిచిన ఏకైక యూనియన్ ఏఐటీయూసీనే. ఉద్యోగులు, కార్మికులు అందరూ జూలై 21న విజయవాడలో జరగనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీడీసీఎల్ యూనిట్‌కు చెందిన నాయకులు శివసాయి, సాయిబాను, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, నేలయ్య, రాధాకృష్ణమూర్తి, సైదా, వెంకటేశ్వర్లు, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లాలోని పలువురు ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దొనకొండ ను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి వలసలు నివారించాలి

- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్.**



**దొనకొండ జూలై 19 జన సముద్రం :**
దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వలసలు నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వివిపురంలో శనివారం వ్యవసాయ కార్మికుల సమావేశం కుందుర్తి చిన్న నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 2014 రాష్ట్ర విభజన సందర్భంలో దొనకొండ ప్రాంతం రాష్ట్ర రాజధానిగా మారుతుందని, తద్వారా తమ బ్రతుకుల్లో వెనుకబాటు పోయి, అభివృద్ధి సాధిస్తామని ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. పాలకులు దాన్ని వదిలేసి పారిశ్రామిక కారిడార్ నిర్మించి వలసలనివారిస్తాం, వేలాది ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు చూపారని అన్నారు. దశాబ్దంన్నర గడిచినా పారిశ్రామిక అభివృద్ధి ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు. అనేక దేశాల వాళ్లు రావడం, భూములు చూసి పోవడం తప్ప ఒక్క పరిశ్రమ కూడా పెట్టలేదని అన్నారు. వెనకబడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం, అన్నంత ముందుకు నడిపిస్తామని పాలకులు చెప్పిన మాటలు నీటిమూటలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో వర్షాధారం మీదనే వ్యవసాయ పనులు ఉంటాయని, వాటిపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలు తగిన పనులు లేక నిత్యం వలసలు పోవాల్సిన పరిస్థితిలో కొనసాగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. వలసల నివారణ, పేదరిక నిర్మూలన లక్ష్యంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని దొనకొండ ప్రాంతంలో ఏడాదికి 200 రోజులకు పనులు పెంచి, కనీస వేతనం 600 ఇవ్వడం ద్వారా వలసలు నివారించవచ్చని, ఈ ప్రాంత వెనుకబాటు నుండి ప్రజలను ముందుకు తీసుకురావచ్చు అని అన్నారు. వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఈ ప్రాంతంలో ఉన్నాయని సాగుకి యోగ్యమైన భూములను భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాలు చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆహార భద్రత చట్టాన్ని పరిరక్షించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వాలు నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడుతున్నాయని వాటిని అడ్డుకోవాలని, వాహనాలు ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులన్నీ పేదలకు అందించాలని కోరారు. ఆగస్టు 12, 13 తేదీలలో కనిగిరిలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలకు ఈ ప్రాంతం నుంచి ప్రజల తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్య వైద్య సంస్థల నిర్మాణం జరగాలని కోరారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆశల కొండ వెలుగొండ ప్రాజెక్టును గత 30 ఏళ్లుగా పాలకులు అదిగో ఇదిగో అని ఊరిస్తున్నారని అన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి 4 వేల కోట్లు అవసరమవుతాయని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఈ ప్రాంతంలో పర్యటించి ప్రకటించారని గుర్తు చేశారు. దానికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోగా, ఏడాదిక 300 కోట్లతోటి ఎంత కాలానికి ప్రాజెక్టు పూర్తి చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం రెండు వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని, ఈ ప్రాంత ప్రజల త్రాగు, సాగునీటి అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందుగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్నీ వెంటనే అమలులోకి తేవాలని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం దొనకొండ మండల అధ్యక్షుడుగా కొండ చిన్న ముసలయ్య, కార్యదర్శిగా కుందుర్తి చిన్న నరసింహులు మరియు రాయని చెన్నయ్య, ముసుగు నాగమణి, బెల్లం దుర్గ తదితరులతో కమిటీ ఏర్పడింది.

# అదుపు తప్పి బోల్తా పడిన బోలెరో వాహనం




**జనసముద్రం న్యూస్, మదనపల్లి,జులై 20:-**
చౌడేపల్లి మండలం, చిట్రెడ్డిపల్లి అతివేగం తో,ఓవర్ లోడ్ వలన బోలెరో బోల్తా, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం చౌడేపల్లి వైపు నుండి పలమనేరు వైపు వెళ్తున్న బోలెరో ఏపి 39 యూ.యల్ 0207 నెంబర్ ఖల బోలెరో వాహనం అతి వేగంగా వచ్చి చిట్రెడ్డిపల్లి నాగలరాళ్ళు డౌన్లో బోల్తా పడింది. స్థానికులు హుటాహుటిన అక్కడికి వెళ్ళి చూడగా డ్రైవర్ కు ఎటువంటి గాయాలు లేవు. ఈ వాహనం లో గల టమాటా కాయలు చౌడేపల్లి మండలం, పరికిదొన గ్రామపంచాయతీ, ఏపూరివాని పెంటకు చెందిన మదుసూధన్ రెడ్డి కి చెందినవని, అతను టమాట పంటను కర్ణాటక రాష్ట్రం కోలార్ కు చెందిన వ్యాపారస్తుడికి అమ్మినట్లు తెలిపారు. వాహనం పెద్దపంజాణి మండలం ముత్తుకూరు కు చెందినదని, అతివేగం, మరియు ఓవర్ లోడ్ వలన వాహనం అదుపు తప్పిందని డ్రైవర్ తెలిపాడు.

## సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసిన సినిమా హీరో అబ్బవరం కిరణ్





**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 20**
శనివారం రోజు రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో రాయచోటి వాస్తవ్యులు సినిమా యంగ్ హీరో అబ్బవరం కిరణ్ రాయచోటికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి,టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా ప్రసాద్ బాబు కిరణ్ కి శాలువ కప్పి సన్మానించి మంచి మంచి స్క్రిప్టులతో, విభిన్నమైన పాత్రలతో మంచి సినిమాలు తీయాలని సినిమా రంగంలో పెద్ద హీరోగా పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నట్లు సుగవాసి ప్రసాద్ బాబు తెలియజేశారు

## మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన మధు యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపిన చిన్న లింగయ్య యాదవ్



**జనసముద్రంన్యూస్, జూలై 20, వెల్దుర్తి మండలం**
పల్నాడు జిల్లా మాచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా నియమితులైన వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ళ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు రాజబోయిన మల్లేశ్వరి మధు యాదవ్ కి పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, కండ్లకుంట సొసైటీ చైర్మన్ చిన లింగయ్య యాదవ్ శనివారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగయ్య తో పాటు పలువురు పట్లవీడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు మధు యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## చెన్నకేశవ కాలనీ ఐదో వార్డులో జరిగిన "సుపరి పరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, జూలై 20**
మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ లోని 5వ వార్డు లో కూటమి ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క గడపలో మంచి స్పందన వస్తుందని, ఇది మంచి ప్రభుత్వమని, అందిస్తున్న పథకాలు బాగున్నాయని ప్రతి ఒక్కరు కూడా చెప్పటం జరిగింది. వార్డు కమిటీ అధ్యక్షులు పేరుపోగు దావీదు, వైస్ ప్రెసిడెంట్ ఆలేటి వాసు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాలనీ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకొని వాటిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టి కి తీసుకొని వెళ్ళి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.

## 9వ వార్డు లో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి" కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, జూలై20**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 9వ వార్డు లో "సుపరిపాలన లో తొలి అడుగు-ఇంటింటికి టిడిపి" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్ -3 కొమెర దుర్గారావు, 96వ బూత్ ఇంచార్జ్ డేవిడ్ రాజ్ పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొని సర్వే నిర్వహించారు.

## లక్కీరెడ్డి పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్ కు అభినందనల వెల్లువ





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 20**
లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్గా రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి ఎస్ఎండి సేఫ్నాయక్ ఎన్నికైన సందర్భంగా మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి అభినందనలు వెల్లువ లా వస్తున్నాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు శ్రేయోభిలాషులు ఆయనకు పూలదండలు వేస్తూ, దుశ్యాలువాతో సత్కరిస్తూ, కేకులు తెచ్చి కట్ చేసుకుంటూ సంబరాలు చేసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు, రౌతు శంకర్, కుర్రా సునీల్, గురు స్వామి రమణ, అదిమూలం రెడ్డి శేఖర్, పొట్టి కాళ్ల వెంకటరమణ, కావాలి ఆంజనేయులు, చిత్రాజు మల్లీ నాయుడు, గురివిజకుంట నాని,నారె వీరభద్ర నాయుడు గోవిందు వెంకటేష్,కోటి నాగార్జున,, మల్లికార్జున, ఆది,సోడి లక్ష్మి దేవి, అదిమూలం వాణి, వట్టికాల వెంకటరమణ, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు

## పారిపోతున్న ప్రేమ జంటకు పోలీసు స్టేషన్ లో పెళ్లి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి (రొంపిచర్ల), జులై 20:-**
బైకుపై పారిపోతున్న ప్రేమికులను వాహన తనిఖీల్లో గుర్తించిన పోలీసులు వారికి దగ్గరుండి పెళ్లి చేశారు. కె.వి పల్లి మం. మహల్ రాజుపల్లెకు చెందిన వంశీ (24), నందిని(19) ప్రేమించుకున్నారు. వాళ్లు ఇంటి నుంచి బైకుపై పారిపోతూ రొంపిచర్ల పోలీసులకు చిక్కారు. తాము ప్రేమించుకున్నామని, పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పారు. దీంతో పోలీసులు వారికి పోలీస్ స్టేషన్ లో పెళ్లి చేసి రక్షణ కల్పించారు.

# సిపిఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశాలు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 20 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**




ద్వారకాతిరుమల జులై 19 ఈనెల 21 22 తేదీల్లో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశాలు ద్వారకాతిరుమలలో జరుగుతున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ లింగరాజు మండల ఆర్గనైజర్ కట్ట భాస్కరరావు తెలిపారు ఈరోజు స్థానిక ఉపాధ్యాయ భవనంలో ఈ మేరకు వారు కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆర్ లింగరాజు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 200 మంది కార్యకర్తలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు మండల పెద్దలు గ్రామ ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు స్మార్ట్ మీటర్ల పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై అదానీ మీటర్లను రుద్దుతోందని ఇవి ప్రజల మీద విపరీత భారాలకు దారితీస్తాయని వారు తెలిపారు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు మెట్ట ప్రాంతంలో రైతులంతా బోర్లు మీద కరెంటు మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని ఈ నేపథ్యంలో స్మార్ట్ మీటర్లు ఇళ్లకే పరిమితం కావని అవి వ్యవసాయ మోటార్ల దాకా వస్తాయని అందుకనే రైతులంతా కూడా స్మార్ట్ మీటర్లను పార్టీలకు అతీతంగా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో పామాయిల్ రేటు తగ్గిపోతుందని విదేశాల నుండి దిగుమతి చేసుకుంటూ మన దేశీయ రైతులను దెబ్బ కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పామాయిల్ రికవరీ శాతానికి పునాదిగా ఉన్న పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు అంతర్జాతీయ మార్కెట్ కనపడంగా కోకో గింజలకు రేటు ఇప్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదైనని అన్నారు కార్మికులు రైతుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తుందని రైతాంగం కార్మికులు క్రమంగా వీటిని అర్థం చేసుకొని కదులుతున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పి నాగరాజు ఆదికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జి సి డి ఓ సమాగ్రా శిక్ష ప్రకాశం డిటి కె హేమలత దొనకొండలో పర్యటన


**దొనకొండ జులై 19 జన సముద్రం :**



మండల కేంద్రంలో జి సి డి ఓ సమాగ్రా శిక్ష ప్రకాశం డిటి కె హేమలత జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గల టైప్ 4 కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థినులకు గల సౌకర్యాలను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేయడం జరిగినది. త్వరలోనే విద్యార్థినులకు మిగిలిన సౌకర్యాలను ఏర్పాటుకు కృషి చేస్తామని తెల్పారు. జిల్లాలో మొదటగా ఈ వసతి గృహం ప్రారంభించి నందుకు సంతోషం కలిగించిందని చెప్పారు. విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పరిసర వాతావరణం పరిశుభ్రము గా ఉంచుకోవాలని సూచించారు.

# అతిథి అధ్యాపకుల నియామకానికి ధరకాస్తులు ఆహ్వానం

**జనసముద్రం న్యూస్ జూలై 19**



నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం లో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) లో 2025-2026 విద్యాసంవత్సరానికి డిగ్రీ విద్యార్థులకు తరగతులు భోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు,పొలిటికల్ సైన్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 22 మంగళవారం వరకు కళాశాలలో సాయంత్రం 4 గంటల వరకు పూర్తి బయోడేటాతో సర్టిఫికెట్లు ఒక జత జిరాక్స్ ప్రతులను స్వయంగా అందజేయాలని తెలిపారు.పి.జి లో 55 శాతం పర్సెంటేజీ కలిగి ఉండి పి.హెచ్ డి,నెట్, సెట్ తో పాటు బోధనా అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# స్వేచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో

- ఆర్ టి సి ప్రభుత్వ ఉద్యోగులు
- డి. ఎం. రమణయ్య, సి. ఐ. మాధవి లత, హెడ్ కానిస్టేబుల్ నాగేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఎం .రమణయ్య.

**ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం న్యూస్ జూలై 20**





ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేట ఏపీఎస్ఆర్టీసీ డిపో ప్రాంగణ పరిసరాలలో స్వేచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు చుట్టుప్రక్కల స్వచ్ఛందంగా శుభ్రంగా ఉంచుకోవాలని నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని అలా ఉంచుకోవడం వల్ల మనందరం ఆరోగ్యంగా ఉంటామని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మరియు రాజంపేట ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రమణయ్య ప్రత్యేకంగా తెలిపారు సి.ఐ మాధవి లత మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్తను వేరు చేసే పద్ధతుల తెలియజేస్తూ అవగాహన కల్పించుట తెలిపారు విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ డిపో మరియు గ్యారేజీ ఆవరణాలను ప్రతి శనివారం స్వేచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అందరం కలిసి శుభ్రత గా ఉంచుకోవాలని తెలిపారు ఏ.పీ ,పి టి డి,డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర, స్వేచ్ఛా ప్లాస్టిక్ నిర్మూలనపై డిపో ఆవరణములో ఉద్యోగులంతా ర్యాలీగా పాల్గొనడం ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యమన్నారు ప్రతి ఒక ఉద్యోగి ప్లాస్టిక్ బ్యాగులను వినియోగించడం మంచిది కాదు అన్నారు ప్లాస్టిక్ బ్యాగుల బదులు జ్యూట్ బ్యాగులు వాడాలన్నారు డిపో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ మోడపోతుల రమణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ప్లాస్టిక్ వాటర్ బాటిల్ వాడడం మానుకోవాలన్నారు స్వేచ్ఛ ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయ ల వినియోగంపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని తోటి ఉద్యోగుల ప్రతిజ్ఞ అనంతరం తెలిపారు సిఐ మాధవి లత స్వేచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ఉద్యోగుల అందరితో కలిసి స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను డిపో మరియు గ్యారేజ్ ఉద్యోగులందరికీ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఏ.పీ. పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఏ.పీ పి టి డి ఎన్.ఎం.యు యూనిట్ ఎంప్లాయిస్ నాయకులు, ఏ.పీ పి టి డి టి. ఎన్.టి.యు.సి. నాయకులు, ఏ.పీ పి టి డి వైయస్సార్ టి యు సి నాయకులు, పలు గుర్తింపు సంఘాల నాయకులు ఉద్యోగులు భారీగా పాల్గొన్నారు.

# ఎస్ఆర్ డిజి స్కూల్లో బోనాల సందడి

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**



ఆషాడ మాసములో తెలంగాణా ప్రజలు జరుపుకునే బోనాల జాతర ఎస్ఆర్ డిజి స్కూల్, అశోక్ నగర్ కరీంనగర్ లో ఘనంగా నిర్వహించడం జరిగినది, బోనాల సందడిలో పాఠశాల విద్యార్థులు బోనం వండి అమ్మవారుకు సమర్పించినారు. ఈ కార్యక్రమములో ఎస్ఆర్ స్కూల్స్ జోనల్ ఇన్ చార్జ్ శశిధర్ మాట్లాడుతూ.. సంస్కృతీ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ తెలంగాణ వైభవాన్ని బోనాల విశిష్టత రాబోయే తరాలకు అందించాలి అన్నారు. ప్రిన్సిపల్ మానస మాట్లాడుతూ.. ఆషాడమాసం అమ్మవారుకు ఎంతో ఇష్టమని తెలంగాణా విశిష్టతను తెలిపేది ఈ బోనాల పండుగ అని అన్నారు. అమ్మవారు, పోతరాజు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ లావణ్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ పండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.20) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండలం రాముని గుండ్ల తండ్ల గ్రామ పరిధిలోని గొప్పగానితాండకు చెందిన బానోత్ లక్ష్మన్ కి సీఎం రిలీఫ్ పండ్ ద్వారా మంజూరైన రూ.34000/-వేల రూపాయల చెక్కును అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారికి సీఎం రిలీప్ పండ్ వరం లాంటిది అని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు బానోతు గోపీ నాయక్,బానోతు సూరనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- టేకుమల సమ్మయ్య ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**



జిల్లాలోని బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ లో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కార్యవర్గం తీర్మానం చేయడం జరిగినది. శనివారం రోజున బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లాకౌన్సిల్ సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్లో కొమురయ్య అధ్యక్షతన జరిగినది. ఇట్టి సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అందించేటువంటి పథకాలు పూర్తిగా రోజురోజుకు మారుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను తీసుకువచ్చి 8 పని దినాలను తగ్గిస్తూ పది గంటల పని విధానాన్ని పెంచడం జరిగినదని ఆరోపించారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగినది దీనివల్ల పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు పూర్తిగా హరించే విధంగా ఉన్నాయని వీటిని వెంటనే రద్దు చేయాలని విమర్శిస్తూ బిల్డింగ్ కార్మికుల కొరకు శ్రామిక పేరుతో ఇప్పటికే అనేక మైనటువంటి శిక్షణ తరగతులు పెట్టి సర్టిఫికెట్ ఇచ్చిన ప్రభుత్వం ఏ ఒక్క కార్మికునికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించలేదు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించడం జరిగినది. ఈ సమావేశంలో భవన నిర్మాణ సంఘం జిల్లాగౌరవ అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, కన్నం సదానందం కార్యదర్శులు కసిబోజుల సంతోష్ చారి, రేగుల కుమార్, కోశాధికారి గోదారి లక్ష్మణ్, మోసం తిరుపతి, బొట్ల ముండయ్య, బొజ్జ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ప్రభుత్వ విప్ ఐలయ్య స్వామివారి దర్శించుకున్నారు.

**జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి**



శ్రీ స్వామి వారిని శ్రీ బీర్ల అయిలయ్య ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారి వెంట మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ మనవడు శ్రీ సర్వేపల్లి వెంకటేశ్వర రావు దర్శనార్థం విచ్చేసారు , వారికి శ్రీ ఎస్. వెంకట్రావ్ ఐఏఎస్ కార్యనిర్వాహణాధికారి వారి ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు గావింపబడినవి స్వాగతం పలికిన ఆలయ అర్చకులు..వేదాశీర్వచనం చేసిన వేద పండితులు.స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేసిన ఆలయ అధికారులు

# శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం స్ఫూర్తి ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందనీయం

- ఘట్కేసర్ సిఐ పి.పరుశురాం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.20) జనసముద్రం న్యూస్**





ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్ లో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఆలోచనతో.. సామాజిక.. మార్పు కోసం మనం కార్యక్రమం ద్వారా చేపట్టు పది అంశాలపై రూపొందించిన పోస్టర్ ను శనివారం ముఖ్య అతిధిగా సిఐ పి.పరుశురాం పాల్గొని ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్యతో కలసి ఆవిష్కరించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నేడు పౌరులు సామాజిక బాధ్యత మరిచి,స్వార్థంతో జీవిస్తున్నారని అన్నారు.కళ్ళ ముందు ఏమిజరిగిన,తమ చుట్టు ఎలా ఉన్నా,ఎవరైన వచ్చి చేస్తే బాగుంటుంది,చేయాలి అనడం తప్ప తను ఏమి చేస్తున్నాను,తన బాధ్యత ఏమిటనేది మర్చి పోతున్నారని పేర్కొన్నారు.స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు.అంతకు ముందు వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య మాట్లాడుతూ కుల మత వర్గ రాజకీయాలకు అతితంగా శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం మనం నినాదంతో మన ఊరి బడులను మనం బాగు చేసుకోవాలని,01) మన బడులు మన బాధ్యత,సామాజిక చైతన్యం,02) పర్యావరణాన్ని పదిలపరుద్దాం..భవిష్యత్తుకు భరోసా నిద్దాం,03) మద్యం మాదకద్రవ్యాల పై యుద్ధం,04) సైబర్ నేరాలపై సమరం,05) రోడ్డు ప్రమాదాల నివారణ,06) ప్రకృతి సేద్యం,పెరటి,మిద్దె తోటలకు ప్రోత్సాహం,07) భారత రాజ్యాంగంపై అవగాహన,ఓటు హక్కు వినియోగం,08) ఆహారం వృధా వద్దు,అనార్థుల ఆకలి తీర్చడమే ముద్దు,09) మూడ విశ్వాసాలను తరిమి కొడదాం. శాస్త్రీయ అభివృద్ధిని అందిపుచ్చుకుందాం, 10) బాలల హక్కుల పరిరక్షణ అను అంశాలపై క్షేత్ర స్థాయి నుండి ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తు ముందుకు వెల్తున్నట్లు తెలిపారు.అంతకుముందు ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు మాట్లాడుతూ స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కరోన సమయంలో నిరుపేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం, వరదల సమయంలో వరదలకు ఇండ్లు మునిగి పోయి ఆకలి దప్పిక లతో ఉన్న ఎంతో మందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని,భారత రాజ్యాంగం విలువలను తెలిపే విధంగా గడప గడపకు మన భారత రాజ్యాంగం కార్యక్రమం ఇలా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, శాస్త్రీయ ఆలోచన కలిగిన వ్యక్తులు స్ఫూర్తి ఆర్గనైజేషన్ చేపట్టు కార్యక్రమంలో భాగస్వామ్యం కావలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.జానకిరాం,ఎన్ఎస్ఎస్ కో అర్డినేటర్ డాక్టర్ హరిప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూప, ఆర్గనైజేషన్ సభ్యులు మేకల సురేష్, వరికుప్పల లింగస్వామి,అనిల్ కుమార్,మీసాల రాజేష్ కుమార్, రాజు, నాగరాజు, చెన్నయ్య, నరేష్, దశరథ్, సాయి, సూరజ్ మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు.

**జన సముద్రం న్యూస్, పినపాక, జులై 20.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై సురేష్ ని పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ సురేష్ కి శాలువా కప్పి, మొక్కను బహుకరించారు. పినపాక మండలంలోని జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై సమాచారం అందించే క్రమంలో సహాయ సహకారాలను అందించాలని ఎస్సై కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా తనని సంప్రదించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శి రాజ్ , సహాయ కార్యదర్శి కొంపల్లి నాగేష్, సభ్యులు తోకల శంకర్, దొడ్డ శ్రీనివాసరావు, దిలీప్ , ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ లో ఘనంగా బోనాల వేడుకలు

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జులై 20



హుజురాబాద్ లోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ స్కూల్లో ఘనంగా ముందస్తు బోనాల పండుగ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ బోనాల పండుగ సందర్భంగా విజ్ఞాన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వేడుకలో కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనందరినీ ఒక్కటి చేసే పండుగ బోనాలు. ఈ పండుగను తెలంగాణ వ్యాప్తంగా మన సాంప్రదాయాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం జరుపుకుంటామని తెలిపారు. అలాగే మన సంస్కృతిని, సంప్రదాయాన్ని గౌరవిస్తూ, రాబోయే తరానికి మూల స్తంభాలైన విద్యార్థినీ విద్యార్థులకు మన పండుగలను తెలియజేయుటకే మన విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ స్కూల్ లో బోనాల పండుగను వేడుకలా సంతోషంగా, ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ వేడుకలలో విద్యార్థినీ విద్యార్థులు అమ్మవారిగా, పోతురాజులు మరియు వివిధ రకాల వేషాధారణలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపల్ సౌమ్య మరియు కోఆర్డినేటర్ సుమలత తో పాటుగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ జీనియస్ లో హౌస్ ఎన్నికలు విజయవంతం

జనసముద్రం న్యూస్ జూలై 20 హుజురాబాద్



హుజూరాబాద్ లోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ ప్రాంగణంలో జులై 14న జరిగిన హౌస్ ఎన్నికలు ఉత్సాహభరితంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని తమ అభిరుచులు, నేతృత్వ లక్షణాలు చాటిచెప్పారు. ప్రతీ హౌస్‌కి చెందిన అభ్యర్థులు ఎన్నికల ప్రచారం, వాదనల ద్వారా తమ అర్హతను నిరూపించుకునే ప్రయత్నం చేశారు. గోప్యమైన ఓటింగ్ విధానంలో విద్యార్థులు ఓట్లు వేసారు. విజేతల వివరాలను జూలై 19న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అయినా డాక్టర్ వి నరేందర్ రెడ్డి చేతుల మీద విజేతలను ప్రమాణ స్వీకారం చేయించారు. విజేతల వివరాలు: ధ్రువ హౌస్ కాప్టెన్ ఎండి ఫార్మన్, వైస్ కెప్టెన్ మోక్షజ్ఞ, తేజస్ హౌస్ కాప్టెన్ అమిత్ వర్ధన్, వైస్ కెప్టెన్ అపనుల్లా ఖాన్ , సరస్ హౌస్ కాప్టెన్ సిహెచ్ విశ్వాస్ ప్రీతం , వైస్ కెప్టెన్ కే శ్రీహిత, లక్ష్య హౌస్ కాప్టెన్ ఈ రిషిక ,వైస్ కెప్టెన్ కే రిషిక. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విధమైన హౌస్ ఎన్నికలు విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు, బాధ్యతాయుతంగా వ్యవహరించే స్వభావం, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర వహిస్తాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం...

- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్...

తుంగతుర్తి జులై 20 జన సముద్రం న్యూస్



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో అభివృద్ధి పనుల్లో భాగంగా తుంగతుర్తి గ్రామపంచాయతీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి అనంతరం శాసనసభ్యులు మందుల శామ్యూల్ మాట్లాడుతూ... పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారము పౌర సరఫరాల శాఖ మంత్రి పర్యవేక్షణలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభించి పేద ప్రజలందరికీ తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు అందించడం జరిగింది అదేవిధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ ఎస్సీ రిజర్వేషన్ కులగలను చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు తుంగతుర్తి నియోజకవర్గం ను ముందు వరుసలో నిలబెడతానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో... మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న (బి ఎన్) మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు జై భీమ్ సంవాద్ మండల అధ్యక్షులు అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజయ్ కటకం వెంకటేశ్వర్లు ముత్యాల వెంకన్న సంజీవ యువజన నాయకులు అశోక్ నవీన్ తహసిల్దార్ దయానందం గ్రామ పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు

# సోషల్ వెల్ఫేర్ పాఠశాలను ఏటూరు నాగారానికి మార్చాలి : సాదు రాకేష్.


ఏటూరు నాగారం, జన సముద్రం న్యూస్, జూలై 20.




విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఏటూరు నాగారం మండల కార్యదర్శి బట్ట స్వామి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్ మాట్లాడుతూ మల్లంపల్లిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు బిల్డింగ్ శిధిలావస్తలోకి చేరడం వలన వర్షం నీరంతా పాఠశాలలో ఉంటుంది. విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారని, పేద విద్యార్థులకు ఏటూరు నాగారం కేంద్రంగా బీసీ, ఎస్ సీ విద్యార్థులకు కళాశాల హాస్టల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలలో ఇప్పటివరకు వర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు ,యూనిఫామ్, ఫర్నిచర్, బాత్రూము లు, సంక్షేమ హాస్టల్లోనే మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు అన్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, కోగిల బాలు, జిల్లా కమిటీ సభ్యులు ధనుష్, నర్సింగరావు మండల నాయకులు రాకేష్, వెంకటేష్ ,ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీజే ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా టీ. అరుణ్ కుమార్,





- డీజే ఎఫ్ రాష్ట్ర నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం.
- ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ జైపూర్ జులై 20 : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వందలాదిగా కదలి వచ్చిన కలం యోధులు, శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అమ్మ గార్డెన్ లో శనివారం రోజున నిర్వహించిన డి జె ఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో నూతనంగా పదవులను అలంకరించిన సభ్యులను తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసినటువంటి విలేకరుల ఆధ్వర్యంలో ..ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో.. డి జె ఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి సమక్షంలో.. నూతనంగా జాతీయ సంఘంలో పదవులు అలంకరించిన ,జాతీయ కార్యదర్శి కోలా శ్రీనివాస్, జాతీయ సంయుక్త కార్యదర్శులు మారేపల్లి వేణుగోపాల్ రెడ్డి, పిల్లి రాజమౌళి అదేవిధంగా.. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, కార్య నిర్వాహక అధ్యక్షులుగా.. సోరుపాక రాజు, రమేష్ గౌడ్ మహంకాళి స్వామి లను పలువురు విలేకరులు సన్మానించుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విచ్చేసి, వారు మాట్లాడుతూ.. జిల్లాలో పనిచేస్తున్నటువంటి విలేకరులు నిజాయితీతో ...నిబద్ధతతో నిజాన్ని రాయాలని, అక్రిడేషన్ తో సంబంధం లేకుండా.. నిజాన్ని బయటికి తీసే వాళ్ళు అంటే.. ఏ ప్రభుత్వ అధికారైన గౌరవిస్తారని, ప్రజా ఉపయోగం కోసం ,ప్రజాహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న విలేకరులకు తప్పకుండా ..సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మోకనపల్లి బద్రి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ..మంచిర్యాల జిల్లా సభ్యులు అనపర్తి కుమారస్వామి, మెరుగు సతీష్, సిరిపురం మధుకర్ , వివిధ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులు వందలాదిగా తరలివచ్చి. కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే చేతుల మీదగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ

జన సముద్రం న్యూస్ వెంకటాపురం జులై 20:



ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు. వెంకటాపురం మండలంలో 551 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా, వాటిలో 2 వేల 391 కుటుంబ సభ్యులు నమోదు అయ్యారు. వాజేడు మండలంలోని రైతు వేదికలో 953 కార్డులు పంపిణీ చేయగా, వాటిలో దాదాపు 2 వేల మందికి పైగా కుటుంబ సభ్యులు యాడ్ చేయబడ్డారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మహేందర్ జి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వెంకటాపురం కాంగ్రెస్ మండల కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల అధికారులు మండల మాజీ ప్రజాప్రతినిధులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాకు ఉన్నత విద్యకు వెళ్తున్న ఏనుగు నిఖిల్ రెడ్డిని ఆశీర్వదించిన పోత్నక్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి



భువనగిరి పట్టణ ప్రముఖ జర్నలిస్ట్ స్వర్గీయ ఏనుగు సురేష్ రెడ్డి గారి కుమారుడు ఏనుగు నిఖిల్ రెడ్డి ఉన్నత చదువులకై ఆస్ట్రేలియా వెళ్తున్న సందర్భంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు మరియు సురేష్ రెడ్డి మిత్ర బృందం నిఖిల్ రెడ్డిని కలిసి అభినందించి ఆశీర్వదించి మా మిత్రుడు స్వర్గీయ సురేష్ రెడ్డి గారి ఆశయాలను సమాజ సేవలో తండ్రి చూపించిన మార్గంలో నడవాలని ఆకాంక్షించడం జరిగింది ఈకార్యక్రమంలో మైమూద్ రహిమాన్ అనిల్ రెడ్డి తంగళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎండి, జిల్లాని చిన్నగారి శ్రీనివాస్ పోతంశెట్టి వీరయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అనురాగ్ విశ్వవిద్యాలయం 2వ స్నాతకోత్సవ వేడుకలు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.20) జనసముద్రం న్యూస్






వెంకటాపురం అనురాగ్ విశ్వవిద్యాలయం 2వ స్నాతకోత్సవ వేడుకను జరుపుకుంది. 2,200 మందికి పైగా గ్రాడ్యుయేట్లను సత్కరించింది. ఇంజినీరింగ్,ఫార్మసీ,మేనేజ్‌మెంట్ మరియు సైన్సెస్‌లో అండర్ గ్రాడ్యుయేట్,పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు డాక్టోరల్ అధ్యయనాలను అభ్యసించే విద్యార్థులకు నిర్వచించే రోజు. విజయాలు,ఆకాంక్షలు మరియు అకడమిక్ ఎక్సలెన్స్ వేడుకలో,అనురాగ్ విశ్వవిద్యాలయం తన 2వ స్నాతకోత్సవ వేడుకను శనివారం రోజున నిర్వహించింది. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయం మరియు దాని గ్రాడ్యుయేటింగ్ తరగతికి గర్వకారణంగా నిలిచింది. 2,260 మంది విద్యార్థులు హాజరయ్యారు. గౌరవనీయ అతిథులు మరియు అధ్యాపకులు విశ్వవిద్యాలయంలోని ప్రతిష్టాత్మక ఏపీజే అబ్దుల్ కలాం హాల్‌లో జరిగిన ఈ వేడుక మేధస్సు మరియు ప్రేరణ యొక్క శక్తివంతమైన సమావేశం. అనురాగ్ విశ్వవిద్యాలయంలోని ఏడు ప్రధాన పాఠశాలల్లో మూడు-ఇంజనీరింగ్, ఫార్మసీ మరియు మేనేజ్‌మెంట్‌లో డిగ్రీలు ప్రదానం చేయడంతో,భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న నాయకులను ప్రోత్సహించడంలో అనురాగ్ యూనివర్సిటీ నిబద్ధతకు ఈ రోజు నిదర్శనంగా నిలిచింది. కాన్వకేషన్ లాంఛనంగా విద్యాపరమైన ఊరేగింపుతో ప్రారంభమైంది. ఆ తర్వాత ఉత్సవ దీపం వెలిగించడం మరియు జాతీయ గీతం. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యూనివర్సిటీ ప్రముఖులు డాక్టర్ పి.రాజేశ్వర్ రెడ్డి,అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్,డాక్టర్ యు.బి.దేశాయ్,గౌరవనీయ ఛాన్సలర్:డాక్టర్ అర్చన మంత్రి,వైస్ ఛాన్సలర్:మరియు యస్.నీలిమ,అనురాగ్ విశ్వవిద్యాలయం సీఈవో. ముఖ్యఅతిథిగా ప్రధానోపన్యాసం చేసిన ప్రొఫెసర్ టి.జి.సీతారాం,ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) చైర్మన్ తన ప్రసంగంలో,ప్రొఫెసర్ సీతారాం విద్యా రంగం యొక్క వేగవంతమైన పరిణామాన్ని గుర్తించి,గ్రాడ్యుయేట్‌లను ఆవిష్కరణ మరియు సామాజిక బాధ్యత రెండింటినీ స్వీకరించమని ప్రోత్సహించారు."అనురాగ్ యూనివర్శిటీ గ్రాడ్యుయేట్స్,మీ ముందుకు సాగే ప్రయాణం అంతులేని అవకాశాలతో నిండి ఉంది. మీరు పొందిన విద్యే మీ పునాది. దానిపై మీరు నిర్మించుకున్నది- ఉత్సుకత,ధైర్యం మరియు కర్తవ్య భావనతో రూపొందించడం మీదే. భారతదేశానికి కేవలం ఆలోచనాపరులు మాత్రమే కాదు,సైన్స్,టెక్నాలజీ మరియు మానవత్వంలో మనల్ని ముందుకు తీసుకెళ్లగల వ్యక్తులు కావాలి అని ఆయన అన్నారు. భారతదేశం యొక్క ఏరోస్పేస్ మరియు శాటిలైట్ డొమైన్‌లో ప్రముఖ పేరు అయిన అనంత్ టెక్నాలజీస్ చైర్మన్ మరియు ఎండి డాక్టర్ పి.సుబ్బారావు కూడా గౌరవ అతిథిగా హాజరయ్యారు. భారతదేశాన్ని సాంకేతికతతో నడిచే భవిష్యత్తులోకి నడిపించడంలో యువ నిపుణులు పోషించే పాత్రను ఆయన ప్రసంగం హైలైట్ చేసింది. ప్రపంచం భారతదేశాన్ని ఆవిష్కరణల కేంద్రంగా చూస్తోంది. ఈ రోజు గ్రాడ్యుయేట్ పూర్తిచేస్తున్న విద్యార్థులు కేవలం ఉద్యోగార్థులు మాత్రమే కాదు,వారు భవిష్యత్తు సృష్టికర్తలు. ధైర్యంగా కలలు కనాలని,మరియు నిర్భయంగా ముందుకు సాగాలని నేను మీలో ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను అని ఆయన పేర్కొన్నారు. ఆమె స్వాగత ప్రసంగంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్. అర్చన మంత్రి మాట్లాడుతూ 2024-2025 బ్యాచ్ గురించి మరియు ఎప్పటికప్పుడు మారుతున్న గ్లోబల్ ల్యాండ్‌స్కేప్‌ను నావిగేట్ చేయడంలో వారి స్థితిస్థాపకత గురించి ప్రతిబింబించారు. అనురాగ్‌లో విద్యాపరంగా మాత్రమే కాకుండా సామాజిక స్పృహ మరియు మానసికంగా మేధావి కలిగి ఉన్న సంపూర్ణ వ్యక్తులను పెంపొందించుకోవాలని మేము విశ్వసిస్తున్నాము. ఈ తరగతి ఆ విలువలను ఉదహరించింది. వారి విజయాలు మరియు వారి ముందున్న ప్రయాణంలో మేము ఆత్మవిశ్వాసంతో ఉన్నాము. ఈ భావాన్ని ప్రతిధ్వనిస్తూ డాక్టర్ యు.బి.దేశాయ్,ఛాన్సలర్,జీవితకాల అభ్యాసం మరియు సామాజిక సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు:కాన్వకేషన్ అనేది అంతం కాదు,ఒక ప్రారంభం-మీ అభ్యాసాన్ని ప్రపంచంలోకి తీసుకెళ్లడానికి మరియు అర్ధవంతమైన ప్రభావాన్ని సృష్టించడానికి ఒక అవకాశం. ప్రతి గ్రాడ్యుయేట్ ఆసక్తిగా ఉండటానికి,సహకరించడానికి మరియు అన్నింటికంటే,తాదాత్మ్యంతో ముందుకు సాగాలని నేను ప్రోత్సహిస్తున్నాను. వేడుకలో భాగంగా కీలకమైన సైంటిఫిక్ మరియు ఇంజినీరింగ్ డొమైన్‌లలో పండితులు నిర్వహించిన అత్యాధునిక పరిశోధనలను గుర్తించి 10 డాక్టరల్ డిగ్రీలను ప్రదానం చేశారు. 75 మందికి పైగా బంగారు పతక విజేతలు మరియు అకాడమిక్ టాపర్‌లు వారి అసాధారణ ప్రదర్శనకు,వేదికపై పెద్ద ఎత్తున చప్పట్లతో పతకాలు మరియు సర్టిఫికేట్‌లను అందుకున్నందుకు కూడా సత్కరించారు. అవార్డుల అనంతరం అధికారికంగా పట్టాల పంపిణీ ప్రారంభమైంది. స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు తమ డిగ్రీలు అందుకున్న వారిలో మొదటి స్థానంలో ఉన్నారు. ఫార్మసీ,మేనేజ్‌మెంట్,అగ్రికల్చరల్ సైన్సెస్ మరియు మెడికల్ సైన్సెస్ విద్యార్థులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ముత్త రెడ్డి (డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్),డాక్టర్ వి.విజయ కుమార్ (డీన్,స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్),డాక్టర్ బాలాజీ ఉట్ల (డీన్,స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్),డాక్టర్ వసుధ భక్షి (డీన్,స్కూల్ ఆఫ్ ఫార్మసీ )లో కీలక పాత్ర పోషించారు. సహా అనేక మంది ఫ్యాకల్టీ డీన్‌లు మరియు అకడమిక్ లీడర్‌లు పాల్గొన్నారు. అనురాగ్ విశ్వవిద్యాలయం యొక్క బలమైన పరిశ్రమ కనెక్షన్లు మరియు ప్లేస్‌మెంట్ ట్రాక్ రికార్డ్‌ను కూడా కాన్వకేషన్ నొక్కి చెప్పింది. 2021 నుండి 10,000 కంటే ఎక్కువ ఆఫర్‌లు మరియు 2025లోనే 1,500 ప్లేస్‌మెంట్‌లతో,గ్లోబల్ కంపెనీలు,స్టార్టప్‌లు మరియు పరిశోధనా సంస్థలలో కెరీర్‌ను అభ్యసించే విద్యార్థుల కోసం విశ్వవిద్యాలయం లాంచ్‌ప్యాడ్‌గా కొనసాగుతోంది. సాంకేతికత మరియు ఉపాధి ధోరణులలో వేగవంతమైన మార్పులను చూసిన ఒక సంవత్సరంలో,అనురాగ్ విద్యార్థులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,డేటా సైన్స్,హెల్త్‌కేర్ టెక్నాలజీ,అగ్రిటెక్ మరియు బిజినెస్ అనలిటిక్స్ వంటి రంగాలలో అగ్రశ్రేణి రిక్రూటర్‌లు నియమించారు. డైనమిక్ మార్కెట్‌లో విశ్వవిద్యాలయం యొక్క ఔన్నత్యాన్ని ప్రదర్శిస్తుంది. విద్యావేత్తలకు అతీతంగా,కాన్వకేషన్ విద్యార్థులలో పాత్ర,స్థితిస్థాపకత మరియు బాధ్యత పెరుగుదలను కూడా జరుపుకుంది. ఇంజనీరింగ్ ల్యాబ్‌లు మరియు ఫార్మసీ పరిశోధన నుండి వ్యవస్థాపక వెంచర్లు మరియు సామాజిక ఔట్రీచ్ వరకు,2025 తరగతి శ్రేష్ఠత మరియు ప్రభావం యొక్క వారసత్వాన్ని కొనసాగించారు. కాన్వొకేషన్ ముగిసినట్లు ఛాన్సలర్ అధికారికంగా ప్రకటించడంతో వేడుక ముగియడంతో,గ్రాడ్యుయేట్‌లు తమ సాల్టోస్ ఎగరవేసి,కౌగిలింతలు మార్చుకోవడం మరియు వారి జీవితంలోని మరపురాని రోజులలో ఒకదానిని నిర్వచించే ఫోటోలను సంగ్రహించడంతో వాతావరణం వేడుకగా మారింది.

# బీసీ గురుకులాలలో సీట్లు పెంచాలి

- సీట్లు దొరకక వందలాది మంది విద్యార్థుల అవస్థలు
- బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలి
- ప్రస్తుత అద్దె భవనంలో ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ నిర్మించాలి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 20)**



బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో సీట్లు పెంచాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ రోడ్డులో గల యాలాల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను బీసీ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో సీట్ల కోసం వేలాదిమంది విద్యార్థులు ఎదురు చూస్తుంటే.. కేవలం వందల సంఖ్యలో మాత్రమే విద్యార్థులకు సీట్లు దొరుకుతున్నాయని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు పెంచాలని తెలిపారు. పాఠశాలల్లో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి పాఠశాల వసతి, భవనాలు సీట్ల పరిమితి వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థులకు అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో 50 శాతం సీట్లు పెంచాలన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల కోసం సొంత భవనాలను నిర్మించాలని కోరారు. రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని వెంటనే సంబంధిత బిల్డింగ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు తినడానికి సరియైన వసతులు లేక గ్రౌండ్లో కూర్చుని తింటున్నారని, అందుకు వారికి డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలన్నారు. భవనం రెండో అంతస్తులో రేకుల షెడ్ ఉండడం ద్వారా వర్షాకాలం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటిని సరి చేసే బాధ్యతను ప్రభుత్వ ఉన్నతాధికారులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ సుకూర్, జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్,యాలాల మండల బిసి అధ్యక్షులు లక్ష్మణ చారి, పెద్దేముల్ మండల బీసీ యువజన సంఘం అధ్యక్షులు నవీన్,సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్, బీసీ యువ నాయకులు రాజు గౌడ్, వివేక్,ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు

# ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి, చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి పర్వతపు రవి,

**జనసముద్రం న్యూస్, భీమారం జులై 20:**



ప్రజలు చట్టాలపై అవగాహన పొందినప్పుడు సమాజంలో జరిగే మంచి చెడులను గుర్తించవచ్చునని తద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయవచ్చునని చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి పర్వతపు రవి అన్నారు, శనివారం రోజున భీమారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు, చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి పర్వతపు రవి మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశమని భారత పౌరులందరికీ ఒకే విధమైన చట్టాలు అమలు అవుతాయని చట్టం దృష్టిలో ప్రతి పౌరుడు సమానమేనని, మానవుడు జన్మించిన నాటి నుండి మరణించే నాటి వరకు చట్టానికి లోబడి జీవించాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టం ప్రకారం శిక్షించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని మెరుగైన జీవితాన్ని గడపాలని అన్నారు, భీమారం ఎస్సై కె. శ్వేత మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా చట్టం ప్రకారం శిక్షించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్, రాజేష్, పున్నం, లక్ష్మణ్, పాల్గొన్నారు

# కార్మికుల చావులు పట్టవా

- కార్మిక శాఖ మంత్రి ఎక్కడ?

**జనసముద్రం చెన్నూర్ నియోజకవర్గం జూలై 19**



చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలంలో ఇటీవల ఇందిరమ్మ ఇంటి నిర్మాణ క్రమంలో దురదృష్టవశాత్తు గోడ కూలి ఇద్దరు కార్మికులపై పడి చనిపోతే సొంత నియోజకవర్గమైన పట్టించుకొని కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, కలెక్టర్ ఇతర అధికారులు స్పందించక పోవడం చాల బాధాకరమని చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్ అన్నారు.ప్రమాదంలో చనిపోయిన వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను ఓదార్చి బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు.వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 20**




ఖానాపూర్ నియోజకవర్గంలోని మంచిర్యాల జిల్లా లక్షెటిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. పిల్లలు పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నృత్యలతో పిల్లలు అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎం అశ్విని మాట్లాడుతూ ఆషాడ మాసం సమయంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. పండుగ సందర్భంగా మొదటి మరియు చివరి రోజున ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగను దేవతకు ఒక ప్రతిరూపంగా భావిస్తారు. బోనం వండి అమ్మవారికి నైవేద్యం పెడతారు. ఇంట్లోని మహిళలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం కలిపి వండిన బియ్యాన్ని పాయసాన్ని వండుతారు, దీనిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తలపై మోసుకుని దేవాలయాలలో అమ్మ దేవతకు గాజులు మరియు చీరతో సహా బోనం నైవేద్యం పెడతారు. బోనాలు అంటే కాళిని మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, డొక్కలమ్మ, పెదమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, మారెమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో పూజించడం. అని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# షాదీ ముబారక్ చెక్కుల తక్షణ విడుదలకు ఆర్డీఓ కు వినతి ముజాహిద్.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం ఆర్డిఓ వినత పత్రం ఇచ్చిన ఎండి ముజాహిద్ షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులు ఇప్పటికీ పేద ముస్లిం కుటుంబాలకు అందకపోవడంపై సమాజ్వాదీ పార్టీ తెలంగాణ స్టేట్ సెక్రటరీ. యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. ముస్లిం తెగల సంఘం అడ్వైజర్ ముహమ్మద్ ముజాహిద్. ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లిళ్లు జరిగి సంవత్సరం దాటినప్పటికీ చెక్కులు జారీ కాకపోవడం వల్ల బాధిత కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని ఆయన ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా ప్రస్తుతానికి బడ్జెట్ మంజూరు అయి, కేవలం ముద్రణ పంపిణీ ప్రక్రియ మాత్రమే మిగిలి ఉందని పేర్కొంటూ ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే చెక్కులు విడుదల చేయాలని ఇది ప్రభుత్వ పేదల పట్ల ఉన్నతీతి చాటే అవకాశం అని తెలిపారు. వినతి కార్యక్రమంలో ఎంపిజె కొరుట్ల ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ బారి. మహమ్మద్ నజీబ్. పాల్గొన్నారు.

# సర్కార్ బడి పిల్లలకు స్కూల్ బ్యాగుల పంపిణి.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**



నిరంతర సేవలో దామెర జయలక్ష్మి చారిటేబుల్ ట్రస్ట్ జగిత్యాల, విద్యాభివృద్ధి, ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తున్న దామెర జయలక్ష్మి చారిటేబుల్ ట్రస్ట్ సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి. గత కొద్ది రోజులుగా ధర్మపురి మండలం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యాసాదనాలా పంపిణిలో భాగంగా బుగ్గారం మండలం లోని బుగ్గారం గోపులాపూర్, వెలుగొండ, మద్దునూర్, శేఖల్ల, యశ్వంత్ రావు పేట, సిరికొండ గ్రామాల్లోకి ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థుల కు 3 వందల స్కూల్ బ్యాగ్ లను పంపిణి చేశారు. అంతకముందు నేరెళ్ల తోపాటు మరికొన్ని గ్రామాల్లోని ఇదే తరహాలో ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులకు బ్యాగ్స్ అందజేశారు. ఆ ట్రస్ట్ చైర్మన్ దామెర రామ సుధాకర్ రావు సారథ్యంలో సాగిన పంపిణి కార్యక్రమం లో అక్కడి విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చదువుకోడానికి అవసరమైన విద్యా ఉపకరణాలు అందించడమే మా లక్ష్యమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొని ట్రస్ట్ సభ్యులను అభినందించారు. విద్యార్థులు కొత్త బ్యాగులు పొందిన ఆనందం స్పష్టంగా కనిపించిందని పలువురు పేర్కొన్నారు. దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ గతంలోనూ వివిధ సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటూ వివిధ రంగాల్లో సేవలు అందిస్తూ వస్తోందని పలువురు ప్రశంశించారు. కార్యక్రమంలో మంచే రాజేష్, మేడవేని శ్రీధర్, పల్లికొండ అనిల్, పేరుక తిరుపతి, కప్పల నరేష్, కప్పల మల్లేష్, చుక్క మల్లారెడ్డి, బండారి సత్తయ్య, చెట్ల సునీల్, అడ్డగట్ల మహేష్, ఆకుల రాజు, సోమ మల్లేష్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పంచిత మల్లేష్, మందపల్లి శ్రీనివాస్, మామిడాల నరేష్, విలాసాగరం సతీష్, గుంటి ఐలెన్, కందుకూరి లచ్చయ్య వడకాపురం సతీష్, బంద్ర శేషగిరి తోపాటు గ్రామాల్లోని పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో కాంగ్రెస్లో మొదలైన అసమ్మతి రాగాలు : రాజగోపాల్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

**జన సముద్రం న్యూస్ జులై. 20 నల్గొండ జిల్లా**



.పదేళ్లు తానే సీఎం అని రేవంత్ అనడం సరికాదు .ఇది కాంగ్రెస్ విధివిధానాలకు పూర్తిగా వ్యతిరేకం.దీన్ని నీఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తలు సహించరు తెలంగాణ హస్తం పార్టీలో మళ్లీ లుకలుకలు మొదలైనట్లు కనిపిస్తుంది ఏకంగా సీఎం వ్యాఖ్యాలను ఓ ఎమ్మెల్యే విబె దించడం ఇప్పుడు చర్చనీయాంశం పాలమూరులో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వాక్యాలు చేశారు మరో పదేళ్లపాటు అంటే 2034 వరకు తానే సీఎం గా ఉంటానని రేవంత్ రెడ్డి ప్రకటించుకున్నారు ఈ వ్యాఖ్యలే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ లో దుమారం రేపుతున్నాయి కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిగత సామ్రాజ్యాన్ని నెలకొల్పుకునేలా ప్రయత్నిస్తున్నారని దీన్ని కాంగ్రెస్ కార్యకర్తలు సహించరు అని. రేవంత్ రెడ్డి వాక్యాలు కాంగ్రెస్ విధానాలకు పూర్తిగా విరుద్ధమని మండిపడ్డారు. ట్విట్టర్ వేదికగా రాజగోపాల్ రెడ్డి విరుచుకుపడ్డారు

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు ధర్నా

- సిఐటియు నాయకులు చింతల యాదయ్య ఆధ్వర్యంలో ఎంఈఓ కి వినతి పత్రం అందజేత

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.20) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ ఎంఈఓ ఆఫీస్ ముందు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు ధర్నా.ఈ ధర్నాలో సిఐటియు నాయకులు చింతల యాదయ్య హాజరై ఎంఈఓకి మెమోరాండం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా చింతల యాదయ్య మాట్లాడుతూ ప్రతి నెల మధ్యాహ్న భోజన కార్మికులకు గుడ్డు అదేవిధంగా పిల్లల భోజనానికి సంబంధించిన బిల్లులో ఒకేసారి మధ్యాహ్న భోజన కార్మికులకు వేయాలని,అదేవిధంగా గ్యాస్ సిలిండర్ గ్యాస్ పొయ్యి ప్రతి స్కూల్ కు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికీ సుమారుగా ఐదు నెలల నుండి బిల్లులు రాక,మధ్యాహ్న భోజన కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతినెల వచ్చే వేతనం కూడా రావటం లేదు అని కార్మికులు ఎంఈఓ కి మొరపెట్టుకున్నారు.ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని కోరారు.మెమోరాండం తీసుకొని వారి సమస్యలను తెలుసుకొని ఎంఈఓ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు బిల్లులో వెంటనే వచ్చేటట్టుగా మా పై అధికారులకు రాతపూర్వకంగా ఇప్పుడు వెంటనే పంపిస్తానని,మీ అందరికీ వారం రోజుల్లో బిల్లును పడేటట్టుగా నా ప్రయత్నం నేను చేస్తానని చెప్పారు.హెడ్మాస్టర్లు ఎవరైనా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే నాకు వెంటనే సమాచారం ఇవ్వండి.అక్కడ ఏం జరిగిందో తెలుసుకొని తప్పు జరిగితే,సంబంధిత అధికారుల మీద కూడా చర్య తీసుకుంటానని అన్నారు.మీరు కూడా భోజనాలు గుడ్డు అందరికీ అందే విధంగా చూడాలని కోరారు.ఒక్కొక్క కార్మికుడు వారి సమస్యలను ఎంఈఓ విని మీ అందరికీ బిల్లులు వచ్చే విధంగా తగు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.కార్మికులు చివరిగా ఎంఈఓతో మాట్లాడుతూ ఈనెల 25వ తారీకు వరకు మాకు బిల్లులు రాకుంటే మేము ఎంఈఓ ఆఫీసు ముందు పాఠశాలలో భోజనాలు వండకుండా రిలే దీక్షకు కూర్చుంటామని కార్మికులు ఎంఈఓకి చెప్పారుఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పుష్ప శోభారాణి కవిత భాగ్య అఫ్జల్ బి రహిమా సుల్తానా ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను సన్మానించిన రేషన్ డీలర్లు

**జనసముద్రం న్యూస్ జూలై 19: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రానికి నూతన తహసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన హనుమంతు శ్రీనివాస్ గౌడ్ ను శనివారం మండల రేషన్ డీలర్ల సంఘం వారు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండలాధ్యక్షుడు బి.శ్రీను,బి. వెంకటయ్య,ఎదుర్ల ఆనంద్, మూడవత్ రవి,కే.శ్రీను, ఎలిజబెత్ రాణి,ఎం.జగన్, ఆర్.జగన్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

- **రాపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిపై జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**
- **ఏ పని చేయాలన్న డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ డిమాండ్ చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదు**

**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూలై 20:**
మండల పరిధిలోని రాంపల్లి గ్రామనికి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరు బాగాలేదని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలతకు గ్రామస్తులు శనివారం ఫిర్యాదు చేశారు.



ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో భాగంగా రాపల్లి గ్రామ సందర్శనకు వచ్చిన ఆమెకు పంచాయతీ కార్యాలయం వద్ద ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ ఫిర్యాదులు పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుందని వాపోయారు. పంచాయతీ కార్యాలయానికి సమయానికి రాకపోవడం, ఒక్కోసారి ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు బయటికి వెళ్తుందో ఎవరికి తెలియనీ పరిస్థితి ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు ఏదైనా సమస్య పై ఫోన్ చేసిన కనీసం ఫోన్ ఎత్తి సమాధానం ఇవ్వకుండా తిరిగి ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ఇందిరమ్మ గ్రామ లబ్ధిదారుల నుంచి అనుమతులు కాని, బిల్లులు కాని త్వరగా చేయాలంటే లంచం ఇవ్వాలని బెదిరిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారికి గ్రామస్తులు తెలిపారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ను పంచాయితీ పనులకు కాకుండా వేరు వ్యక్తుల సొంత పనులకు ఉపయోగిస్తున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామలో డ్రైనేజిలో చెత్త సేకరించడం లేదని తెలిపారు. గ్రామంలో మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ పత్రాల కోసం వెళ్తే కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ వారిని డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు వారు తమ ఫిర్యాదులో తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న రాపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పై చట్టరీత్యా చర్యలు తీసుకోని తమ గ్రామానికి న్యాయం చేయాలని సుమారు 40 మందితో సంతకాలు సేకరణ చేసి ఫిర్యాదు పత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారికి అందజేశారు.

# బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ జూలై 20 నల్గొండ జిల్లా**
అధికారులకు పలు సూచనలు ఆదేశాలు ఇచ్చిన మంత్రి రిజర్వాయర్ ఫుల్ లెవల్‌కు నీటిని నింపేందుకు అధికారులకు స్పష్టమైన సూచనలు.లెఫ్ట్,రైట్ మెయిన్ కెనాల్స్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్న ఆదేశం.దోమలపల్లి చెరువును 10 రోజుల్లో నింపేలా చర్యలు తీసుకోవాలి.ఫీడర్ చానల్ తవ్వకాలకు తక్షణమే ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని.సూచన.భూసేకరణ పరిహారం రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఆర్డీవో,అడిషనల్ కలెక్టర్ కు ఫోన్‌లో ఆదేశం.ఇప్పటివరకు 15,000 ఎకరాలకు సాగునీరు–లక్ష ఎకరాల లక్ష్యం సాధించడమే ధృఢ సంకల్పం.ఈ తనిఖీ సందర్భంగా ఇరిగేషన్ అధికారులను అభినందించిన మంత్రి ప్రతి ఒక్కరూ రైతుల పట్ల కమిట్మెంట్ తో పనిచేయాలన్నారు



# సబ్ స్టేషన్ ఆవరణలోని నిర్వహించిన చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.20) జనసముద్రం న్యూస్**
మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని హెచ్ బీ కాలనీ సబ్ స్టేషన్ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించిన చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.సకల శుభాలు కలగాలని,ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గండం నాగేశ్వరరావు,ముత్యం వెంకన్న గౌడ్,నవీన్ గౌడ్,బీజేపీ డివిజన్ అధ్యకులు రాంప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# 17 ఏళ్ల యువకుడు జంగిడి రామ్ చరణ్ మిస్సింగ్

- **మేడ్చల్ బోనాల జాతరకు వెళ్లిన తరువాత నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.20) జనసముద్రం న్యూస్**
పీర్జాదిగూడకు చెందిన ఓ కుటుంబానికి చెందిన 17 ఏళ్ల బాలుడు మిస్సింగ్ కావడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే,స్థానిక జె. శ్రీనివాస్ అనే వ్యక్తి తన చిన్న కుమారుడు జంగిడి రామ్ చరణ్ అలియాస్ పండు 2025 జూలై 17వ తేదీన మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.రామ్ చరణ్ ఇటీవల ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి



చేసి,ప్రస్తుతం కాలేజీకి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నాడు.ఫిర్యాదుదారు దంపతులు జూలై 17న ఉదయం తమ పనుల నిమిత్తం బయటకు వెళ్లగా,అప్పటికే రామ్ చరణ్ అతని అన్న ఇంట్లో ఉన్నారు.మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో రామ్ చరణ్ తన అన్నతో మాట్లాడుతూ,మేడ్చల్ బోనాల జాతరకు స్నేహితులతో కలిసి వెళు_న్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు.అదే రాత్రి 11:00 గంటలకు తల్లి సుధ ఫోన్ చేయగా,రాత్రి 3:00 గంటలలోగా ఇంటికి వస్తానని తెలియజేశాడు.అయితే,రాత్రి 1:00 గంటల సమయంలో తిరిగి ఫోన్ చేసినప్పుడు మొబైల్ స్విచ్ ఆఫ్ గా ఉండటంతో కుటుంబ సభ్యులు బంధువులను,స్నేహితులను సంప్రదించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు.దీంతో ఆందోళన చెందిన వారు వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.బాలుడి ఆచూకీకి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే,స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

- **పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్..**

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం జులై 19**
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అటు ఖానాపూర్ ఇటు లక్షెట్టిపేట లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉండడంవల్ల అటు 50 నుండి35 కిలోమీటర్ల దూరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నందున రవాణా వల్ల విద్యార్థులకు తీవ్ర అంతరాయం కలుగుతుంది ఇటు బస్సు పాసుల కోసం డబ్బులు తీవ్రంగా చెల్లిస్తూ విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు జన్నారం మండలంలోని 29 గ్రామాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యు గా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు




# ట్రాఫిక్ సమస్యలకు చెక్.. హైదరాబాద్‌లోకి జిల్లాల బస్సులు రాకుండా కొత్త బస్ టర్మినల్.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**
హైదరాబాద్ లో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ఆర్టీసీ అడుగులు వేస్తోంది. అంతరాష్ట్ర బస్సుల రాకపోకల కోసం కొత్త బస్ టెర్మినల్‌ను ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, నగర రద్దీ తగ్గి ప్రయాణికుల సమయాన్ని ఆదా చేసే అవకాశముంది. హైదరాబాద్‌కు మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నారాయణపేట, నాగర్‌కర్నూల్ వంటి దక్షిణ తెలంగాణ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా బస్సులు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ బస్సులన్నీ నగర కేంద్రంలోని ఎంజీబీఎస్ కు చేరడానికి ట్రాఫిక్ కారణంగా ఆలస్యమవుతోంది. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని కొత్త ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్‌ను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. జాతీయ రహదారి 44 పక్కన ఉన్న ఆరాంఘర్ ప్రాంతాన్ని ఈ టెర్మినల్ కోసం ఎంపిక చేశారు. ఇక్కడ ఇప్పటికే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ భవనాలున్నాయి. వాటికి పరిహారంగా రూ. 6 కోట్లు చెల్లించేందుకు ఆర్టీసీ అంగీకరించింది. ఈ భూమిని అధికారికంగా బస్ టెర్మినల్ కోసం



కేటాయించాలని 2025 జనవరిలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెవెన్యూశాఖకు లేఖ రాశారు. అయినా ఇప్పటివరకు ఈ ప్రతిపాదన రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద పెండింగ్‌లోనే ఉంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం రెండు ప్రధాన బస్ టెర్మినల్స్ ఉన్నాయి. వీటిలో ఒకటి ఎంజీబీఎస్. ఇక్కడికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాలకు వెళ్లే బస్సులు వస్తుంటాయి. ఇక మరో టర్మినల్ జేబీఎస్. సికింద్రాబాద్‌లో ఉన్న ఈ స్టేషన్ ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి బస్సులు వస్తుంటాయి. ఈ రెండు బస్ స్టేషన్లపై ఒత్తిడి పెరుగుతోంది. అదే విధంగా ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఈ స్టేషన్లకు చేరుకోవడానికి చాలా సమయం పడుతోంది. నూతన టెర్మినల్ ఏర్పాటుతో పాటు నగరంలోకి ప్రవేశించే బస్సుల సంఖ్య తగ్గుతుంది. ఇది ప్రయాణికుల సమయాన్ని ఆదా చేయడమే కాదు, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. రాత్రిపూట నగరంలోకి వచ్చే బస్సులు నేరుగా ఆరాంఘర్ టెర్మినల్ వద్దే ఆగిపోతే, నగరప్రజలకు ట్రాఫిక్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇప్పటికే భూ సంబంధిత నివేదికలు సిద్ధమవుతున్నాయి. రంగారెడ్డి కలెక్టరేట్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించగానే బస్ టెర్మినల్ నిర్మాణం ప్రారంభమవుతుంది. ఇది పూర్తయితే హైదరాబాద్ నగరానికి మరో కీలక బస్సు కేంద్రం లభించనుంది. నగర చుట్టుపక్కల ఉన్న జిల్లాల ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా మారే అవకాశం ఉంది. కాగా గతంలో నగరానికి నాలుగు వైపుల ఇలాంటి టర్మినల్స్‌ను నిర్మించే ప్రతిపాదనలు వచ్చాయి. దీంతో జిల్లాల నుంచి హైదరాబాద్ వచ్చే ఆర్టీసీ బస్సులన్నీ ఆయా మార్గల్లో ఉన్న టర్మినల్స్‌కు మాత్రమే పరిమితమవుతాయి. అక్కడి నుంచి ప్రయాణికులు సిటీ బస్సుల్లో నగరంలోకి వెళ్లాల్సి ఉంటుంది. మరి ఈ టర్మినల్స్ ఆరంఘర్‌తోనే ఆగిపోకుండా నగర నలుమూలల విస్తరిస్తుందో చూడాలి.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు....

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జులై 19 జన్నారం మండలం**
జన్నారం: పట్టణ కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. పిల్లలు పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నుత్యలతో పిల్లలు అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ ఆషాడ మాసం సమయంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. పండుగ సందర్భంగా మొదటి మరియు చివరి రోజున ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగను దేవతకు ఒక ప్రతిరూపంగా భావిస్తారు. బోనం వండి అమ్మవారికి నైవేద్యం పెడతారు. ఇంట్లోని మహిళలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం కలిపి వండిన బియ్యాన్ని వండుతారు, దీనిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తలపై మోసుకుని దేవాలయాలలో అమ్మ దేవతకు గాజులు మరియు చీరతో సహా బోనం నైవేద్యం పెడతారు. బోనాలు అంటే కాళిని మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, డొక్కలమ్మ, పెదమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, మారెమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో పూజించడం. అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.



# క్షయ అంతం మనందరి పంతం

**జన సముద్రం న్యూస్ జూలై 20**
గంగారం మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి టీవీ ముక్తాభియన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది.అనుమానితులను ఎక్రే పరీక్షల నిమిత్తం గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి 102 ఆర్బిఎస్ కె వెహికల్ లో తరలించారు క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి నుండి తెమడ సేకరించి పరీక్షలు నిర్వహించారు.ఈ క్యాంప్ లో భాగంగా బరువు తక్కువ ఉండి తరచూ వ్యాధుల భారిన అంగన్వాడి పిల్లలను వ్యాధి లక్షణాలు




ఉన్న పాఠశాల విద్యార్థులను స్థానిక వైద్యాధికారి మండల ప్రత్యూష పరీక్షించారు అదేవిధంగా క్షయ వ్యాధి మందులు వాడుతున్న 11మంది నీ తన సొంత ఖర్చులతో పోషకాహార కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.అనంతరం డా.ప్రత్యూష మాట్లాడుతూ టిబిని నయం చేయడానికి క్రమం తప్పకుండా మందులు మంచి ఆహారం తో తీసుకుంటే త్వరగా తగ్గిపోతుంది .అని తెలిపారు. కార్యక్రమంలో డా.ప్రత్యూష డా.శ్రీకాంత్.మోహన్. లక్ష్మి.స్టాఫ్ నర్సు రమాదేవి రాజు శ్రీరాములు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నీటి సమస్యపై శాశ్వతమైన చర్య తీసుకోవాలి -ఏబీవీపీ

**వెల్దండ, జూలై, 20 (జనసముద్రం న్యూస్)**
వెల్దండ మండలంలోని మాడల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థినీల వసతి గృహంని తనిఖీ చేసిన ఏబీవీపీ నాయకులు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అక్కి వంశీ మాట్లాడుతూ మోడల్ జూనియర్ కళాశాల మరియు పాఠశాలో విద్యార్థినిల వసతి గృహంలో నీటి సమస్య గత కొన్ని నెలల నుంచి ఉంది అధికారులు తాత్కాలికంగా పరిష్కారాన్ని వెతుకుతూ వాటర్ ట్యాంకర్ తో కొన్ని రోజుల నీళ్లు నింపి చేతులు దులుపుకుంటున్నారు కానీ శాశ్వతంగా పరిష్కారం నిర్వహించడం లేదు దీనివల్ల విద్యార్థినిలు తీవ్రంగా ఇబ్బందికి లోనవుతున్నారు పాఠశాలకి కళాశాలకి ఆలస్యంగా వెళ్తున్నారు ఈ నీటి సమస్య పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది లేకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రేణుకుంట్ల శ్రీకాంత్ మండల కో కన్వీనర్ రేణుకుంట్ల శివ చరణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

